RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 37 పేజీలు: 08 మంగళవారం 22 జులై 2025

## డయాలసిస్ పేషెంట్లకి శుభావార్త





ప్రజా గొంతుక డెస్క్ డయాలసిస్ పేషెంట్లకి రేవంత్ ప్రభుత్వం శుభావార్త తెలిపింది. నూతనంగా 681 మంది డయాలసిస్ పేషెంట్లకు తెలంగాణ ప్రభుత్వం చేయూత పెన్షన్లని మంజూరు చేయనుంది.మేరకు పెన్షన్ మంజూరు ఫైల్‌పై మంత్రి సీతక్క సంతకం చేశారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి రాకముందు 4011 మంది డయాలసిస్ పేషెంట్లకు సామాజిక పెన్షన్లని గత ప్రభుత్వం ఇచ్చింది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 4029 మంది డయాలసిస్ పేషెంట్లకు చేయూత పెన్షన్లని మంజూరు చేసింది రేవంత్ ప్రభుత్వం.



## జగన్ జైలుకు వెళ్లడం ఖాయం..

ప్రజా గొంతుక డెస్క్ ఏపీ డిప్యూటీ సీఎం వైసీపీ అధినేత జగన్పై సంచలన వ్యాఖ్యలు చేశారు. లిక్కర్ స్కాం కేసులో జగన్ జైలుకు వెళ్లడం ఖాయమని పవన్ కళ్యాణ్ అన్నారు.జగన్ వ్యవహారంపై ప్రభుత్వం చట్టప్రకారం ముందుకెళ్తోందని తెలిపారు. ఈ కేసులో ఎంతటివారున్నా వదిలేదు లేదని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వ చర్యల్లో కక్షసాధింపు ఏమీలేదని ఆయన చెప్పారు.

## రేవంత్ పాలనలో అన్నింటా సీన్ రివర్స్



ప్రజా గొంతుక డెస్క్ ఒకప్పుడు తెలంగాణలో ఎకరా భూమి అమ్మితే ఏపీలో పదేకరాల భూమి వచ్చేదని.. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక సీన్ రివర్స్ అయిందని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఎద్దేవా చేశారు.ఏపీలో ఎకరా అమ్మితే ఇప్పుడు తెలంగాణలో రెండెకరాల భూమి వస్తుందని.. మన దగ్గర ఇలాంటి పరిస్థితి వచ్చిందనిమండిపడ్డారు. తెలంగాణలో మళ్ళీ కేసీఆర్ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

## ఎన్ని కేసులైనా పెట్టుకోండి

ప్రజా గొంతుక డెస్క్ ఏపీలో చంద్రబాబు దుష్టపాలన అంతానికి అంతా కలిసి కట్టుగా పని చేస్తామని, ఈ క్రమంలో ఎన్ని కేసులు పెట్టిన భయపడబోమని వైఎస్సార్‌సీపీ నేతలు, మాజీ మంత్రులు అంబటి రాంబాబు, విడదల రజిని అన్నారు.



## మహిళలకు ఫ్రీ బస్సు..



ప్రజా గొంతుక డెస్క్ ఆగష్టు 15వ తేదీ నుంచి పథకం అమలు చేయాలని అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. ఉచిత బస్సు పథకంలో జీరో ఫేర్ టికెట్ ఉంటుందని అన్నారు. రాయితీ వివరాలతో టికెట్లు జారీ చేయాలని చెప్పారు. ఏసీ ఎలక్ట్రానిక్ బస్సులు మాత్రమే కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా ఆర్టీసీ యాజమాన్యానికి సూచనలు చేశారు.

## నేడు టెట్ ఫలితాల విడుదల



ప్రజా గొంతుక డెస్క్ టెట్ అభ్యర్థులకు బిగ్ అలర్ట్. మంగళవారం ఉదయం 11 గంటలకు ఈ ఫలితాలు ఆధికారిక వెబ్‌సైట్స్ లో అందుబాటులో ఉంటాయి.

## ఖర్గే జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక డెస్క్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతోపాటు పలువురు ఎంపీలు హాజరయ్యారు.



## పాకిస్తాన్ పై ప్రధాని గర్జన

ప్రజా గొంతుక డెస్క్ ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ప్రధాని మోదీ చెప్పారు. ఉగ్రవాదులను అణచివేస్తామని తేల్చి చెప్పారు. ఉగ్రవాదులను భారత్ పై ఉసిగొల్పే వారిని వదిలిపెట్టమనీ స్పష్టం చేశారు. పహల్గామ్ లో ఉగ్రవాదులు దారుణ హత్యలకు పాల్పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే- దేశవ్యాప్తంగా అనేక జిల్లాలు నక్సలిజం నుండి విముక్తి పొందాయని మోదీ చెప్పారు. హింసకు వ్యతిరేకంగా దేశం విజయం సాధిస్తోందని పేర్కొన్నారు. రెడ్ కారిడార్లుగా ఉంటూ వచ్చిన మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలు ఇప్పుడు 'గ్రీన్ గ్రోత్ జోన్లు'గా రూపాంతరం చెందుతున్నాయి చెప్పారు.

## 25 నుంచి రేషన్ కార్డులు పంపిణీ

ప్రజా గొంతుక డెస్క్ కొత్త రేషన్ కార్డులపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. కొత్త రేషన్ కార్డులు వచ్చేస్తున్నాయ్ అని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 96 లక్షల 95 వేల 299 రేషన్ కార్డులు ఉన్నాయన్నారు.గతంలో రేషన్ షాపులపై ఆసక్తి ఉండేది కాదని.. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సన్న బియ్యం ఇస్తుండటంతో రేషన్ కార్డులకు డిమాండ్ పెరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు.రేషన్ కార్డు విలువ, రేషన్ షాపు విలువ పెరిగిందని చెప్పారు. ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు.





RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 22 జులై 2025



# ఇకపై ప్రయాణ కష్టాలుండవ్! సజ్జనార్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ ఆర్టీసీ ప్రయాణికులకు శుభవార్త చెప్పింది. ప్రస్తుతం తెలంగాణా ప్రభుత్వం అందిస్తున్న మహాలక్ష్మీ పథకంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కలిగిస్తున్న కారణంగా బస్సుల వినియోగం బాగా పెరిగింది. ఇదే సమయంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆర్టీసీ బస్సుల సేవలను మెరుగు పరుస్తూ తీసుకుంటున్న నిర్ణయాల కారణంగా కూడా ఆర్టీసీ బస్సుల వాడకం బాగా పెరిగింది. గతం కంటే ఎక్కువగా ప్రయాణికులు ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేస్తున్నారు.మహిళలకు ఉచిత బస్ ప్రయాణ పథకం ప్రారంభమైన తర్వాత బస్సుల్లో ప్రయాణికుల రద్దీ బాగా పెరిగింది. బస్సులకు ప్రయాణికుల నుంచి డిమాండ్ భారీగా పెరిగింది.ప్రస్తుతం సిటీ ఆర్డినరీ, పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం ఉండటంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఆర్టీసీ బస్సులపై ఆధారపడుతున్నారు. గతంలో బస్సుల్లో సీట్ల భర్తీ నిష్పత్తి దాదాపు 67 శాతంగా ఉండేది. కానీ ఇప్పుడు అది 95 శాతానికి పెరిగింది.ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో అయితే రద్దీ 110 శాతం దాటుతోంది. దీంతో బస్సుల్లో సీట్లు లేక నిలబడి ఇబ్బంది పడుతూ ప్రయాణాలు చెయ్యాల్సి వస్తుంది. కొన్ని బస్సులలో కనీసం నిలబడటానికి కూడా స్థలం లేకుండా పరిస్థితి మారింది. దీంతో బాలింతలు, గర్భిణీలు, వృద్ధులు, వికలాంగులు ఇబ్బంది పడుతున్నారు. ఫుట్ బోర్డులపై ప్రయాణికులు నిలబడి ప్రయాణాలు చేస్తున్నారు.కొత్త బస్సులను కొనుగోలు చేస్తున్న ఆర్టీసీదీంతో ఎక్కడైతే బస్సుల అవసరం ఉందో, బస్సుల కోసం ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారో అక్కడ ఆర్టీసీ కొత్త బస్సుల కొనుగోలుకు సిద్ధమైంది. త్వరలోనే 503 కొత్త బస్సులు అందుబాటులోకి రానున్నాయి.తెలంగాణ ఆర్టీసీ రూ.193.44కోట్ల వ్యయంతో 503కొత్త బస్సులను కొనుగోలు చెయ్యాలని నిర్ణయం తీసుకుంది. ఈ బస్సులను పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ సర్వీసులకు కేటాయించనున్నారు.





## వికలాంగుల వితంతువుల ఆసరా పెన్షన్ దారుల సభను విజయవంతం చేయండి

ఎమ్మార్పీఎస్ పిలుపు... ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఈ నెల 24న పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ వికలాంగులు ఆసరా పెన్షన్లు పెంచాలి అని జిల్లా సభకు విచ్చేయుచున్నారు. ఈ సందర్భంగా బోనకల్ మండల కేంద్రంలో గల ఎస్సీ కాలనీ నందు వికలాంగుల ఆసరా పెన్షన్ దారుల సమావేశం నిర్వహించి వికలాంగులు మరియు ఆసరా పెన్షన్ దారుల కమిటీ వేయడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చిలక నాగరాజు మాదిగ మాట్లాడుతూ వికలాంగుల మరియు ఆసరా పెన్షన్ దారుల జిల్లా మహాగర్జనకు ఈ గ్రామం నుండి అందరూ తరలి వచ్చి సభను విజయవంతం చేయాలి అని కోరారు. అదేవిధంగా పెన్షన్ దారుల సభను విజయవంతం చేయడానికి బోనకల్ మండల ఎంఆర్పీఎస్,ఎం ఎస్ పి, వి హెచ్ పి ఎస్,ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి సభ విజయవంతానికి ప్రతి గ్రామంలో గ్రామ కమిటీలు వేయాలని కార్యచరణ అమలు చేసుకొనుటకు పని విభజన చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి తాటికొండ వెంకటరత్నం మాదిగ ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి కోట హనుమంతరావు మాదిగ బోనకల్ మండల ఎం ఎస్ పి అధ్యక్షులు తోటపల్లి చిన్న సైదులు మాదిగ ఎమ్మార్పీఎస్ బోనకల్ మండల అధ్యక్షులు బలవంతపు నరసింహారావు మాదిగ ఎం ఎస్ పి సీనియర్ నాయకులు మద్రి కరణం మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు తోటపల్లి శ్రీను మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మద్రి కంటి గంగాధర్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి తాలూరి ప్రకాష్ మాదిగ ఎం.ఎస్.పి మండల నాయకులు బల్గూరి వెంకటేశ్వర్లు బోనకల్ ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు మంద వినోద్ మాదిగ ఎమ్మార్పీఎస్ వివిధ గ్రామాల అధ్యక్షులు తోటపల్లి రాజశేఖర్ తోటపల్లి భూపతి ఎమ్మార్పీఎస్ బోనకల్ గ్రామ ఉపాధ్యక్షులు మంద నవీన్ మాదిగ వికలాంగులు వితంతువులు ఆసరా పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.



## అమ్మవారిదయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్న ఎమ్మెల్యే

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 – జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలోని మూడు గుళ్ల దేవాలయంలో నిర్వహించిన బోనాల జాతర ప్రత్యేక పూజల్లో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.....తెలంగా ణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలతో ప్రజలంతా ఐకమత్యంతో జరుపుకునే వేడుకలు బోనాలు అని అన్నారు. ప్రజలంతా ఎల్లమ్మ తల్లి దయతో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు కావడి చంద్రా రెడ్డి, గోపాల్ రెడ్డి, సత్తి రెడ్డి, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు బల్వంత్ రెడ్డి పటేల్, సామల నర్సింహా రెడ్డి, పెద్ది మల్లేశం, మురళీ గౌడ్, నరహరి గౌడ్, నార్లకంటి నగేష్, బిక్షపతి గౌడ్, వీరా రెడ్డి, నాయకులు మధు రెడ్డి, నార్లకంటి శ్యామ్, ఆటో బలరాం, కుంట వేణు, శంకర్ రెడ్డి, నల్ల ప్రసాద్, నారాయణ, వేణు తదితరులు పాల్గొన్నారు.



## సూరారండివిజన్‌లోకావడియాత్ర

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ బీజేపీ వైస్ ప్రెసిడెంట్ సరోజి ఆధ్వర్యంలో సోమవారం కావడి యాత్ర నిర్వహించారు. ఈ యాత్ర వివేకానంద నగర్ శివాలయం నుండి ప్రారంభమయి శాపూర్ నగర్ మీదుగా సూరారం శివాలయం వరకు యాత్ర కొనసాగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీ డా.ఎస్ మల్లారెడ్డి , జిల్లా వైస్ ప్రెసిడెంట్ బక్క శంకర్ రెడ్డిరు,జిల్లా ప్రధాన కార్యదర్శి విగ్నేష్ ,లీగల్ సెల్ శివానంద్ ,మహిళా మోర్చా అధ్యక్షురాలు రేవతి సింగ్,బీజేపీ సీనియర్ నాయకులు శ్రీధర్, వైస్ ప్రెసిడెంట్ సిద్దార్థ్, వనమాల,శివ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న.పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి...సి పి ఎం

**నల్గొండ జిల్లా ప్రతినిధి:(ప్రజా గొంతుక న్యూస్) జులై:21**




నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండలంలోని మండల కేంద్రానికి చెందిన గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామంలో నిధులు దుర్వినియోగం చేస్తూ, అక్రమ పద్ధతిలో బిల్లులు వసూలు చేసి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, సీపీఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు ఆరోపించారు. సోమవారం నిడమనూరు మండల కేంద్రంలో విలేకరులతో వారు మాట్లాడుతూ, గ్రామంలో గత 15 సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న ఇంటి పన్ను బకాయిలను వసూలు చేసి రెండు సంవత్సరాలకు సంబంధించి బిల్లులు చెల్లించినట్టు రసీదులు ఇ చ్చారని వారు ఆరోపించారు. ఇంటి పర్మిషన్ కొరకు అడ్డగోలుగా డబ్బులు వసూలు చేస్తున్నారని, డెత్ సర్టిఫికెట్ కొరకు చేతులు తడపందే పని జరగడం లేదని వారన్నారు. గ్రామపంచాయతీ ట్రాక్టర్ రిపేర్ల పేరు మీద అవసరం ఉన్నా లేకున్నా రిపేర్లు చేయించినట్టు బిల్లులు సృష్టించి డబ్బులు నొక్కేసారని, ఇంటి రిజిస్ట్రేషన్ కొరకు, మ్యూటేషన్ కొరకు ఇష్ట రాజ్యాంగ వేల రూపాయలు అక్రమ పద్ధతులలో వసూలు చేసి గ్రామపంచాయతీ ఖాతాలో జమ చేయకుండా భాగాలు పంచుకొని ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని వారన్నారు. గ్రామపంచాయతీ కార్మికులను దళితులనే చిన్న చూపుతో హేళన చేస్తూ మాట్లాడుతున్నారని, వ్యక్తిగత శుభ్రత పాటించిన ఓర్చుకోలేకపోతున్నాడని, మీరు మంచి బట్టలు, మంచి వాహనాలు మీకు ఎందుకు, మీరు ఆఫీసర్ లాగా పనికొచ్చి ఎక్కడ చేస్తారు అంటూ కులం పేరుతో అవహేళనగా మాట్లాడుతున్నాడని వారన్నారు. డ్యూటీలకు ఆలస్యంగా వస్తున్నారని కారణంతో జీతాలు కట్ చేస్తున్నాడని, ఎక్కడ లేని విధంగా నిడమనూరు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికులపై తీవ్రమైన ఒత్తిడి పని భారాన్ని పెంచి మానసికంగా శారీరకంగా కార్మికులను ఇబ్బందులు గురిచేస్తున్నాడని, ఇదేంటని కార్మికులు అడిగితే కార్మికులను తిట్టడంతో పాటు అవహేళన చేస్తూ, చేతకాకపోతే, చెప్పినట్టు వినకపోతే వెళ్లిపోండి అని బెదిరిస్తూ, ఉద్యోగాల నుండి తొలగిస్తామని బెదిరిస్తున్నాడని వారు తెలిపారు. ఎవరు చేయాల్సిన పని వారు చేస్తుండగా కక్ష సాధింపు తోటి రోజుకో రకమైన పని చెబుతూ పనిచేయటం లేదని కార్మికులను దుర్భాషలాడుతున్నాడని వారన్నారు. కార్యదర్శి తన పని తాను చేయకుండా రాజకీయాలు చేస్తూ, రాజకీయ నాయకులతో కార్మికులను ఇష్టం వచ్చిన విధంగా తిట్టిస్తూ వారిని మానసికంగా ఇబ్బందుల గురి చేస్తున్నాడని వారన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న, గ్రామపంచాయతీ కార్మికుల పట్ల వివక్ష కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న పంచాయతీ కార్యదర్శిని వెంటనే సస్పెండ్ చేసి, వసూలు చేసిన గ్రామపంచాయతీ నిధులను రికవరీ చేసి గ్రామపంచాయతీ ఖాతాలో జమ చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయకుండా కాపాడాలని వారు కోరారు.లేకుంటే జిల్లా అధికారులను కలిసి పిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు. వారివెంట మండల కమిటీ సభ్యులు కుంచెం శేఖర్ తదితరులు ఉన్నారు.

## వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బందు ను జయప్రదం చేయండి




ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.నూతన జాతీయ విద్యా విధానాన్ని బి2020 రద్దు చేయాలి.ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పి సుధాకర్.భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలు ప్రజా వ్యతిరేక విధానాలు తీసుకోడం కారణంగా అధికారాన్ని కోల్పోయింది. కె సి ఆర్ ను గద్దె దించే పోరాటల్లో ఈ ఎస్ యఫ్ ఐ విద్యార్థి సంఘం ప్రధాన పాత్ర పోషించాయి. గత ప్రభుత్వం చేసిన తప్పిదలు మేము చేయము పేద విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు బకాయిలను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తామని విద్య రంగానికి 15% నిధులు కేటాయిస్తామని నిరుద్యోగ సమస్య తీరుస్తామని తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనా అందిస్తామని అధికారంలోకి వచ్చిన ఈ రేవంత్ రెడ్డి సర్కార్ 2 సంవత్సరలు కావొస్తున్న కూడ ఇప్పటి వరకు పెండింగ్ బకాయిలను విడుదల చేయకపోగ కనీసం విద్య రంగం ఎదురకొంటున్న సమస్యలపై ఒక సమీక్షా నిర్వహించకుండా ఇప్పటివరకు విద్య శాఖ మంత్రిని నియమించకుండా ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తూ ప్రవేట్ కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ విచ్చలవిడిగా ప్రవేట్ యూనివర్సిటీలకు అనుమతులిస్తూ పేద మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రకు తెరలేపుతూన్నారన్నారు. ప్రజా పాలనా అని మాటల్లో చెపుతూ ఆచరణలో అప్రజాస్వామ్య పాలనా కొనసాగుతుందన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలు గాలికి వదిలేసి ప్రశ్నించే వారిపైన అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. ఒకవైపు ధనిక రాష్ట్రం అంటూనే మరో వైపు ఖజానా ఖాళీగా ఉందని నిస్సిగ్గుగా మాట్లాడుతున్న తీరు రేవంత్ రెడ్డి చేతగాని తనానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకొని ఇచ్చిన హామీలను అమలు చేస్తూ,ఎలాంటి పెండింగ్ బకాయిలు పెట్టకుండా,విద్య రంగంలో ఉన్నా అన్ని ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ,ఫీజు నియంత్రనా చట్టం తీసుకోస్తు, విద్యార్థులందరికి ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని మరియు జాతీయ నూతన విద్య విధానాన్ని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలనీ డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 23 న తలపెట్టిన విద్య సంస్థల బంద్ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని బంద్ ను విజవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## వికలాంగుల వితంతువుల ఆసరాపింఛన్లనువెంటనేపెంచాలి



మంద అశోక్ డిమాండ్.... ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ మండల కేంద్రంలో స్థానిక ఎస్సీ కాలనీ నందుగల ఎస్సీ కమ్యూనిటీ హాల్లో బోనకల్ మండల ఎంఆర్పీఎస్ మాజీ అధ్యక్షులు మంద అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని మేనిఫెస్టులో వికలాంగులకు వితంతువులకు ఆసరా పెన్షన్ దారులకు పెన్షన్లు పెంచుతానని వాగ్దానం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేటి వరకు పెంచకపోవడం చాలా బాధాకరమని ఈ పెన్షన్లు పెంచే విషయంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ఈనెల 24న ఖమ్మం జిల్లా కేంద్రంలో జరుగు సభకు వృద్ధులు వితంతులు వికలాంగులు ఆసరా పెన్షన్ దారులు ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పి అనుబంధ సంఘాల అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరుతూ పిలుపునిచ్చారు.

## ఘనంగా విరించి ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం



ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ మండల కేంద్రంలో జగ్గయ్యపేట రోడ్డులో గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు ఎదురుగా నారపోగు విజయ్ ( టైగర్ ) అంతోటి గోపి ఆధ్వర్యంలో విరించి ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించినమని తెలుపుటకు సంతోషిస్తున్నాము. మావద్ద ఇండియన్,చైనీస్, తందూరి, వెజ్ మరియు నాన్ వెజ్ రకాలు సరసమైన ధరలకు అందుబాటులో గలవు. కావున బోనకల్ మరియు పరిసర ప్రాంత ప్రజలు మమ్మల్ని ఆదరించి మా వ్యాపార అభివృద్ధికి సహకరిస్తారని ఆశిస్తున్నాము.ఈ కార్యక్రమంలో బోనకల్ మాజీ జడ్పిటిసి సభ్యులు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బానోత్ కొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి వెంకటేశ్వర్లు అన్నపాక అరుణ్ మోర్ల నరసింహారావు అంతోటి అంజయ్య మంద నాగరాజు తేల్లూరి రమేష్ అంతోటి ముత్తుస్వామి అంతోటి రవి ప్రసాద్ ముత్తారపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## కాంగ్రెస్ యువ నాయకులు కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లకు కౌంటర్

ప్రజా గొంతుక దుండిగల్ గండిమైసమ్మ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ డి. పోచంపల్లి లో కాంగ్రెస్ పార్టీ యువనేత బొంగునూరి కిషోర్ రెడ్డి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ...సీఎం రేవంత్ రెడ్డి, మైనంపల్లి హన్మంత్ రావులపై అనుచిత వాక్యాలు చేసిన ఎమ్మెల్యే కేపీ. వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు లను హెచ్చరించిన బొంగునూరి కిషోర్ రెడ్డి.కాంగ్రెస్ ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలను చూసి ఒంటబట్టుకోలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు.అదే విధంగా కేటీఆర్ ఓ ద్రగ్గిష్టు, శాడిష్టు కోపిష్టి అని అతనితో చర్చించే అవసరం ముఖ్యమంత్రి కి లేదన్నారు.దమ్ముంటే కేసీఆర్ ను చర్చకు రమ్మనండి... ఎక్కడంటే అక్కడ చర్చిద్దామన్నారు.రాజకీయాల్లో హుందాగా మాట్లాడాలి అంటున్న ఎమ్మెల్యే కే.పి వివేకానంద దిగజారి మాట్లాడడం కరక్టేనా అన్నారు.గత ఎన్నికల ముందు తండ్రి సామానులు కూన శ్రీశైలం గౌడ్ పై దాడికి పాల్పడలేదా అన్నారు.ఎమ్మెల్సి,ఎమ్మెల్యే మధ్య ఎన్నికల సమయంలో గొడవలు వస్తే ఇద్దరి మధ్య సయోధ్య కుదిరిచ్చింది మైనంపల్లి హన్మంత్ రావు కాదా అనిపది సంవత్సరాలు ఆయనతొ వున్నారు ఆయన ఏంటో మీకు తెలువదా అన్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్పొరేటర్ లకు, కౌన్సిలర్లకు మైనంపల్లి మంచితనం ఏంటో తెలుసునని ఏదైనా మాట్లాడినపుడు ఆలోచించుకుని మాట్లాడాలని లేకుంటే త్వరలో ప్రజలే మీకు గుణపాఠం చెప్తారని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లను ఉద్దేశించి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ అధ్యక్షులు కుమార్ యాదవ్,మైనార్టీ విభాగం అధ్యక్షులు మహమ్మద్ అక్బర్, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు సాదు యాదవ్, కృష్ణ, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## పులస చేపరూ.22,000...

యానాం గౌతమి గోదావరికి ఎర్ర నీరు పోటెత్తిన సమయంలో మత్స్యకారులకు చిక్కుతున్న పులస చేపలుఈ క్రమంలో యానాంలో వేటకువెళ్లినమత్స్యకారులకు చిక్కిన సుమారు రెండు కేజీల బరువున్న పులస వేలం పాటలో అక్షరాలా రూ.22,000 పలికిన పులస చేప.

ప్రజా గొంతుక డెస్క్ (జులై 21):



## విరూపాక్ష,పోచమ్మ దేవాలయ బోనాల వేడుకల్లో ఎమ్మెల్యే

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ సుదర్శన్ రెడ్డి నగర్ లోని విరూపాక్ష, పోచమ్మ దేవాలయంలో నిర్వహించిన భోనాల వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై విరూపాక్ష స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్, దేవాలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, ప్రణవ్ గౌడ్, బల్ భీమ్, సుదర్శన్ రెడ్డి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వి.బాబు గౌడ్, సభ్యులు సతీష్ గౌడ్, శ్రీనివాస్, శోభన్, నాయకులు సురేందర్ రెడ్డి, రాజు, కుంట వేణు, నల్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో బీసీరిజర్వేషన్‌బిల్లు తీసుకరావాలి

బీసీ జనాభా లెక్కలు తెల్చాలి...బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు మణి కుమార్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 21 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం నేటి నుండి వచ్చే నెల 21వ తేదీ వరకు జరిగే వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో బీసిలు చట్ట సభల్లోకి వెళ్లే విధంగా రిజర్వేషన్ బిల్లును ప్రవేశ పెట్టాలని బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు మణి కుమార్ అన్నారు.బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టి ప్రధాని మోడీ బీసీల పక్షపాతి అని నిరూపించుకోవాలని అన్నారు. సోమవారం ఆయన ఎర్రవల్లి మండల కేంద్రంలో ఆయన ముఖ్య నాయకులతో కలిసి బీసీ రిజర్వేషన్ లపై మాట్లా డారు.1992లో అప్పటి ప్రధాని వీపీ సింగ్ పార్లమెంట్ లో తీర్మానం చేసిన మండల కమిషన్ సిఫారసులను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనీ అన్నారు. నేను బీసీ ప్రధానిని కాబట్టే నాపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తూన్నాయని ప్రతీ సారి చెప్పే దేశ ప్రధాని నరేంద్ర మోడీ.నేటి వరకు బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ లో ప్రస్తావన తీసుకురావడం లేదని అన్నారు.బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చి మూడు పర్యాయలు అయినప్పటికీ చట్ట సభల్లో బీసీ రిజర్వేషన్ ల గురించి మాట్లాడక పోవడం బిసిలను విస్మరించినట్లేనని అన్నారు. బిసిలను కేవలం ఓటు బ్యాంక్ గానే కేంద్ర ప్రభుత్వంచూస్తుందనిఅన్నారు.అదేవిధంగా బీసీల జనగణన పై చర్చ చేపట్టాలని అన్నారు. నేటి వరకు బీసీల లెక్కలు తెల్చకపోవడం సమాజంకు సిగ్గు చెటని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చట్ట సభల్లో రిజర్వేషన్ లను తీసుకోచ్చి బీసీ సామాజిక వర్గంను న్యాయం చేయాలన్నారు. సమావేశంలో మండల అధ్యక్షుడు ధర్మవరం రాముడు, శాంతి రాజు, సీనియర్ నాయకులు బీమన్న లు పాల్గొన్నారు.



## ఎల్ఓసి అందజేసిన మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఉన్న లక్కారం క్యాంప్ ఆఫీస్ లో మునుగోడు ప్రజా నేత శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సోమవారం నాడు మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య చేతులమీదుగా రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి ని సొప్పరి యాదయ్య కు అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోగదాల రమేష్ గౌడ్,మాజీ సర్పంచ్ బక్క శ్రీనాథ్,వీరమల్ల సత్తయ్య,సురకంటి బాలకృష్ణ రెడ్డి,పాలకూరల సాయి కిషోర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆపదలోఆదుకున్నముదిరాజ్‌సంఘం

గణేష్ కుటుంబానికి 25 వేల ఆర్థిక సాయం శంషాబాద్, జూలై 21 (ప్రజా గొంతుక):శంషాబాద్ మున్సిపాలిటీ లోని నివాసి,జూన్ నెలలో జరిగిన ప్రమాదంలో తలకు తీవ్ర గాయమై చికిత్స పొందుతూ గణేష్ జూలై 11న తుదిశ్వాస విడిచాడు. కుటుంబానికి ఆత్మవిశ్వాసం మిగలని ఈ దుర్ఘటన అనంతరం, ముదిరాజ్ సంఘం అండగా నిలిచింది.పేదల కష్టం చూసి వెనకాడని ముదిరాజ్ సంఘం బాధిత కుటుంబానికి రూ.25,000 ఆర్థిక సహాయం అందజేసింది. సంఘం సభ్యులు స్వయంగా ఇంటికి వెళ్లి పరామర్శించడమే కాదు, సంతాపాన్ని వ్యక్తం చేస్తూ మానవతా విలువలను ప్రదర్శించారు.ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ మానవతా మన సమాజం అసలైన శక్తి. పేదల బాధలను మన కళ్లారా చూస్తూ తోడుగా నిలబడటమే మాకున్న ధ్యేయం. ముదిరాజ్ సంఘం ఓ కుటుంబంలా నిలుస్తుంది" అని తెలిపారు.గణేష్ కుటుంబ సభ్యులు కన్నీటి కల్లాలతో స్పందిస్తూ ూ "ఆపదలో అండగా నిలిచిన ముదిరాజ్ సంఘాన్ని జీవితాంతం మరిచిపోలేం. డబ్బు కన్నా ఇచ్చిన మానసిక బలమే మాకు అతి పెద్ద బలాన్నిచ్చింది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు,పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం.

ప్రజా గొంతుక న్యూస్ / శాయంపేట జూలై 21 : హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని నేరేడుపల్లి గ్రామంలో కొయ్యడ రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ శాయంపేట మండల మాజీ అధ్యక్షులు ఆకుతోట సమ్మిరెడ్డి, మాజీ వార్డు మెంబర్ పోరండ్ల చరణ్ కలిసి రూ.3,000 ఆర్థిక సహాయం అందజేసి,వారి కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొమ్మెన రమేష్,తాత వెంకట్ రెడ్డి, శేషాల శ్రీనివాస్, రాధారపు రాజేందర్, గొంది విజేందర్ రెడ్డి, గడ్డిరాజు, రాధారపు రామకృష్ణ, నోముల రవి, మడికొండ కుమార్, వడ్డేపల్లి రాజేందర్, ఏకెల్లి రాజయ్య, కొయ్యడ రాజు, కొయ్యడ ఓం ప్రకాష్, ఆకునూరి సాంబయ్య, కొయ్యడ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## గుమ్మడి ఆంజనేయులు దశదిన కార్యక్రమంలో ఎమ్మెల్యే

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 – సూరారం డివిజన్ టిఎస్ఐఎసి కాలనీలో నిర్వహించిన "గుమ్మడి ఆంజనేయులు దశదిన కర్మ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై గుమ్మడి ఆంజనేయులు చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... షాపూర్ నగర్ మార్కెట్ ఏర్పాటులో గుమ్మడి ఆంజనేయులు కృషిని గుర్తు చేసుకున్నారు. అతిపెద్ద పారిశ్రామికవాడైన జీడిమెట్ల పారిశ్రామిక వాడలో నాడు కార్మికుల ఆకలిని తీర్చిన వ్యక్తి గుమ్మడి ఆంజనేయులు అని, షాపూర్ నగర్ మార్కెట్ ఏర్పాటుకు ఆయన చేసిన కృషి, సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్లు బట్ట పాలకృష్ణ, బొడ్డు వెంకటేశ్వర్ రావు,డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, డివిజన్ జనరల్ సెక్రటరీ సిద్ధిక్, నాయకులు చెక్క సురేష్, బర్ల శీను, సాయిబాబా, పలువురు నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మునుకుట్ల వెంకటేశం గౌడ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





ఇండియన్ ఫార్మసీ వారి సోజన్యం తో మందుల పంపిణీ ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పిపల్ పహాడ్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం సోమవారం ఉదయం 9గంటల నుండి మధ్యాణం 1 వరకు ఉచిత బిఏండి టెస్ట్ ఫార్మడ్ లిమిటెడ్ కంపెనీ,ఇండియన్ ఫార్మసీ యజమాన్యం మునుకుంట్ల వెంకటేశం గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా ఉచిత వైద్య శిబిరంలో సిద్దార్థ నర్సింగ్ హెూమ్ డాక్టర్ రాంప్రసాద్ పర్యవేక్షణలో 130 మంది రోగులకు ఉచిత వైద్య పరీక్షలు బిర్వహించారు.అలాగే తన సొంత గ్రామంలో ఉచితంగా మందులను ఇండియన్ ఫార్మసీ చౌటుప్పల్ హయత్ నగర్ వారు పంపిణీ చశారు.ఈ యొక్క కార్యక్రమంలో వరకాంతం పెంటారెడ్డి చీర్క రంగారెడ్డి.తోర్పునూరి కృష్ణ.నల్లంకి శంకర్.దోసపాటి అశోక్. నల్లంకి లింగస్వామి.చెరుకు రంగయ్య.తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 22 జులై 2025



## ఆది వరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవస్థానంలో సహస్రనామ ఫల పుష్పార్చన

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలంలోని బూరుగడ్డ శ్రీ శాల్మలి కంద ఆది వరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవస్థానం లో బహుళ ఏకాదశి సందర్భంగా ఉదయం 10 గంటలకు 33 వ సహస్రనామ ఫల పుష్పార్చన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం యరగాని గోపాలం ధర్మపత్ని ఎలమంచమ్మ దంపతులు బూరుగడ్డ వారు చేయించగా,సురభి సైదులు ధర్మపత్ని శాంతమ్మ దంపతులు అన్నప్రసాధ వితరణ చేశారుఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు తిపిరిశెట్టి హరీష్ కుమార్. కోల కృష్ణ ప్రసాద్, గంధం అంజయ్య, వేముల నరసింహారావు, పెనుబెల్లి హనుమంతరావు, మెరిగా కవిత, మరియు ఆలయకార్యనిర్వహణాధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ అర్చకులు. ముడుంబై హరీష్ కుమారా చార్యులు. పరవాస్తు శ్రీనివాసచార్యులు.వేముల వెంకట లక్ష్మణరావు అద్దంకి శ్రీనివాసరావు యరగాని వీరస్వామి మాడుగుల లింగయ్య చిమాట సైదులు యరగాని వెంకటేశ్వర్లు గురవయ్య రెబ్బ శ్రీనివాస్ కామిశెట్టి అంజయ్య అనసూర్యమ్మ మాధవి నాగ సునీత లక్ష్మమ్మ అరుణమ్మ రమాదేవి అనిత సుభద్ర కామేశ్వరమ్మ సురభి వెంకటమ్మ సముద్ర మంగమ్మ తదితరులు పాల్గొన్నారు




## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలి...

- వివిధ మండలాల సంఘాల సభ్యులు డిమాండ్, - జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 21 (ప్రజా గొంతుక):

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు దివ్యాంగులకు చెప్పిన వాగ్దానాలు నెరవేర్చాలని వివిధ మండలాల దివ్యాంగుల సభ్యులు మల్దకల్ మండల్ ఎల్కూరు గ్రామానికి చెందిన గోవిందు, గట్టు మండల సంఘం సభ్యులు శివరాజ్ కుమార్, మల్దకల్ మండల్ చెందిన రామానుజన్, కృష్ణయ్యలు, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పిన దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం, పెన్షన్స్, 5 శాతం రిజర్వేషన్, ఇందిరమ్మ గృహాలు, 2016 చట్టం అమలు ఇవి వెంటనే అమలు చేయాలని ప్రభుత్వానికి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.



## పాత్రికేయుడిపైదాడిపిరికిపంద చర్య

ఖాజా పాషా వాహనంపై దాడిని ఖండించిన బీసీ మహాసభ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ షాద్‌నగర్, జూలై 21 (ప్రజా గొంతుక ప్రతినిధి):షాద్‌నగర్‌కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఖాజా పాషా ఆయన ఇంటి వద్ద నిలిపిన కారు అద్దాలను పగలగొట్టి పారిపోయిన ఘటనపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఈ దాడిని తెలంగాణ బీసీ మహాసభ తీవ్రంగా ఖండించింది.జర్నలిజం అనేది ప్రజా సమస్యల్ని ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లే వేదికగా ఉండే వ్యవస్థ అని వ్యాఖ్యానించిన బీసీ మహాసభ నేతలు "నిష్పక్షపాతంగా సేవ చేసే పాత్రికేయులపై దాడి చేయడం అనేది పిరికితనానికి నిదర్శనం. ఇది పత్రికా స్వాతంత్ర్యంపై కాలుమేతే చర్య. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం. బాధ్యులపై ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి" అంటూ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్,కార్మిక విభాగ రాష్ట్ర అధ్యక్షుడు కే. కృష్ణాజీ,రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు క్యాసెట్ శ్రీనివాస్,యువత విభాగం జిల్లా అధ్యక్షుడు ఏవీఎం శ్రీధర్ వర్మ,ఉపాధ్యక్షుడు మంగ అశోక్ తదితరులు ఖాజా భాషను పరామర్శించి మద్దతు తెలిపారు.పత్రికలపై దాడులు సమాజానికి మేలు చేయవు. ప్రజా హితం కోసం పనిచేసే పాత్రికేయుల పట్ల భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది" అని మహాసభ స్పష్టం చేసింది.

## ఇల్లేందు లో బైబిల్స్ తగులబెట్టిన 9 మంది దుండగులను అరెస్ట్ చేసిన పోలీస్‌లకు కృతజ్ఞతలు

ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినంగా చర్యలు చేపట్టాలి బిషప్ దుర్గం ప్రభాకర్- క్రైస్తవ రాష్ట్ర నాయకులు రెవ.గడ్డం డేవిడ్ రాజు- జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. అన్నేపాక రవికాంత్ జిల్లా ఉపాధ్యక్షులు రెవ.మేసా దేవసహాయం హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు



ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని టౌన్ హాల్ నందు హుజూర్ నగర్ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. మేసా దేవసహాయం ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్, సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. గడ్డం డేవిడ్ రాజు మాట్లాడుతూ ఇటీవల కాలంలో దుండగులు, మతోన్మాదులు ఇల్లేందులో బైబిల్స్ తగలబెట్టటం హెయమైన చర్య అనీ, మతస్వేచ్ఛ అన్నీ మతాలకు రాజ్యాంగం కల్పించిన హక్కు అనీ,పర మత సహనం కలిగి ప్రతి ఒక్కరూ ఉండాలని, ప్రభుత్వం వెంటనే స్పందించి దోషులను ఆరెస్ట్ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, తెలంగాణ పోలీసులకు, ప్రభుత్వంనికి కృతజ్ఞతలు తెలిపారు. మరల ఇలాంటి సంఘటనలు పునరవృతం కాకుండా తెలంగాణ ప్రభుత్వం,పోలీస్ శాఖ, డీజీపీ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రల కో ఆర్డినేటర్ పాస్టర్ సి. హెచ్. శ్యామ్ ప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షులు రెవ. అన్నేపాక రవికాంత్,బిషప్ ముల్లంగి జాకబ్ రాజు, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు రెవ. జలగం జేమ్స్, హుజూర్ నగర్ పాస్టర్స్ చైర్మన్ రెవ తలకప్పల సుధాకర్, హుజూర్ నగర్ నియోజకవర్గ సెక్రటరీ రెవ. పాతకోటి దేవదానం,పాస్టర్ ఉటుకూరి రాజు, హుజూర్నగర్ మండల అధ్యక్షులు డికెన్ ఫాదర్ పి. ఆమోస్, రెవ. బొక్క ఏలీయా రాజు,రెవ. ఏర్పుల క్రిస్టోఫర్,కొండేటి లాజర్, రెవ సి. హెచ్. కిరణ్ కుమార్,రూబెన్, యల్క ప్రభాకర్, భాస్కర్, మార్క్ తదితరులు పాల్గొన్నారు




## శ్రీ ఆదిమహా విష్ణు దేవాలయంలో ప్రత్యేక పూజలు



ప్రజా గొంతుక న్యూస్ చౌటుప్పల్ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో శ్రీ ఆదిమహా విష్ణు దేవాలయంలో ఎకాదశీ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఆదిమహావిష్ణు క్షేత్రంలో దేవాలయ ప్రధాన అర్చకులు భాస్కరాయిని శ్రీనివాస శర్మ స్వామివారికి అభిషేకం సుదర్శన హెూమం మరియు మృత్యుంజయ పాశుపత అభిషేకం నిర్వహించడం జరిగింది ఏకాదశి సందర్భంగా దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు దేవాలయ చైర్మన్ పరకాంతం జంగారెడ్డి మాట్లాడుతూ ప్రతి నెల ప్రతి ఏకాదశికి స్వామివారికి ప్రత్యేక పూజలు హెూమాలు అభిషేకం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు హెూమంలో పాల్గొనాలనుకున్నటువంటి భక్తులు ముందుగా దేవాలయం రసీదు పొందవలసిందిగా తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో దేవాలయ ప్రధాన కార్యదర్శి గట్టు సుధాకర్, కోయిగూర బాబు, గుడ్డేటి నరసింహా, గట్టు మల్లేష్, పనుమటి జంగారెడ్డి,అఖిల్ పంతులు హరి పంతులు,కుంటి యాదయ్యా,వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిదిని సద్వినియోగం చేసుకోవాలి



ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ప్రజా గొంతుక//నర్సాపూర్ జులై21// ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు.సోమవారం నర్సాపూర్ మండలం మహమ్మా దా బాద్ గ్రామానికి చెందిన లున్సావాత్ నిషాంత్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు చికిత్స కోసం ఒక్క లక్షా పదివేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి గోమారం లోని ఆమె నివాసంలో లబ్ధి దారుల కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంత్రి సహాయ నిధిని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్,మహిపాల్ రెడ్డి,నరసింహ రెడ్డి,భిక్షపతి,కుంట లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీ లో కి చేరిక

ప్రజా గొంతుక//నర్సాపూర్//కౌడిపల్లి జులై21// కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం కౌడిపల్లి మండల కేంద్రంలో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి రామాంజనేయులు తో పాటు 20మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బి ఆర్ ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని,అందుకే కాంగ్రెస్ పార్టీ నుండి ప్రతి రోజూ అనేకమంది కార్యకర్తలు బి ఆర్ ఎస్ లో చేరుతున్నారాన్నారు.రానున్నది కెసిఅర్ ప్రభుత్వమే కాబట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు కైవసం చేసుకుని సత్తా చాటుతమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సార రామా గౌడ్,దుర్గా రెడ్డి,ఎల్లమయ్య,మాజీ ఎంపిపి రాజు నాయక్, జడ్పీటిసి కవిత అమర్ సింగ్,మాజీ సర్పంచులు కాంత రావు,కోటి రాజు, ఎంపీటీసీ ల పోరం అధ్యక్షులు గుంజరి ప్రవీణ్,సలీం,రాజు,ప్రతాప్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు



## జాలపల్లి గ్రామంలో సీఎం సహాయనిధి చెక్కులు అందజేత.

మద్దూరు,మండలం::ప్రజాగొంతుక,ప్రతినిది::(ఏలూరి,బాలకృష్ణ) జులై:21: సిద్దిపేట జిల్లా, దూల్మిట్ట మండలం, జాలపల్లి గ్రామంలో, సోమవారం రోజు, స్థానిక చొప్పరి వరలక్ష్మి సాగర్ లబ్ధిదారులకు సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి కి మా గ్రామ అభివృద్ధి పై మా గ్రామ ప్రజల పై ప్రత్యేక అభిమానం చూపుతున్నందుకు వారికి హృదయపూర్వక ధన్యవాదాలు అని తెలిపారు, సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులలో నర్మెట స్వప్న, కాశి రాములు ఉన్నారని, వారికి 20,500 రూపాయల చెక్కును అందించడం జరిగిందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పాలెపు సత్యనారాయణ, గొడుగు జంపన్న, లంబ సంపతి, చొప్పరి మైసయ్య, అల్లాడి సంపతి, నాగులపల్లి బాలయ్య, ఐలేని రాజకుమార్, అంగడి సంపతి, పోతిరెడ్డి పరమేష్ , ఎనగందుల రాజయ్య,మరియు బి.ఆర్.ఎస్ కుటుంబ సభ్యులు, పల్లా అభిమానులు, మరియు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## వృద్ధాప్య వితంతు వికలాంగులకు కొత్త పెన్షన్లు మంజూరు చేసి ఆదుకోవాలని కంచ వెంకన్న ఎంసిపిఐ(యు) మహబూబాద్ జిల్లా కార్యదర్శి డిమాండ్



ప్రజాగొంతుక /కేసముద్రం /జూలై /21 మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే సెంటర్లో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలలో ఒకటైన చేయూత పథకంలో భాగంగా కొత్త పెన్షన్లు వృద్ధాప్య వితంతు దివ్యాంగుల కు పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఎంసిపిఐ(యు )పార్టీ ఏఐసీటియు జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఈరోజు సామూహిక నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది, అనంతరం దీక్షా శిబిరంలో కంచ వెంకన్న, ఎంసిపిఐ (యు )జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ పాలనలో నేటి కాంగ్రెస్ రెండు సంవత్సరాల కాలంలో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా పెన్షన్లు మంజూరు కాక మీసేవ సెంటర్లో వేలాది మంది దరఖాస్తు చేసుకుని ఎదురుచూస్తున్నారని నేటికీ పింఛన్లు మంజూరు కాకపోవడంతో లబ్ధిదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసి కొత్త పెన్షన్లు మంజూరు చేసి లబ్ధిదారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు లేనిచో లబ్ధిదారుల పక్షాన జిల్లా వ్యాప్తంగా ప్రజా ఆందోళనలు నిర్మించి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ (యు )జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్, బోడ వీరన్న, నేరడ వీరస్వామి, నారా బోయిన రాజు ,నాగేంద్ర, బుచ్చమ్మ, పందుల ఎల్లమ్మ ,వల్లందాస్ పుష్ప, వి ఊర్మిళ ,కె పద్మ, వి భాగ్యలక్ష్మి, ఎస్ పూలమ్మ ,జి భూలక్ష్మి, బి అనసూర్య ,తదితరులు పాల్గొన్నారు



## "కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం"లోబోనాలవేడుకలు

మద్దూరు,మండలం::ప్రజాగొంతుక ప్రతినిధి::(ఏలూరి,బాలకృష్ణ) జులై:21: సిద్దిపేట జిల్లా, మద్దూరు మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో బోనాల పండుగ సందర్భంగా, బోనాల వేడుకలను ఆ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఎం,స్వప్న అధ్వర్యంలో సోమవారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా వారు మాట్లాడుతూ, అమ్మవారి వేశధారణలో విద్యార్థినులను తయారు చేసి పాఠశాలలో ఉన్నటువంటి సరస్వతి దేవి కి నైవేద్యం సమర్పించామన్నారు. మండల ప్రజలు సుభిక్షంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ వేడుకలలో పోతరాజు విన్యాసాలను మరియు అమ్మవారి వేషధారణ చేసి, సంస్కృతి కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులను వారు అభినందించారు. అదేవిధంగా విద్యార్థినులకు బోనాల పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, సంస్కృతి సంప్రదాయాలను నిత్యజీవితంలో ఒక భాగంగా చేసుకొవాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఎం.స్వప్న, మరియు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## ఖార్గే పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఐఎన్ టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగని నాగన్న గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ హుజూర్ నగర్ పట్టణంలోని ఇందిరా భవన్ లో పట్టణ ఐఎన్ టి యు సి అధ్వర్యంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖార్గే 86వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ పాల్గొని కేక్ కట్ చేసి ఖర్గే కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లిఖార్జున్,ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య,బ్లాక్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి, ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు మేళ్ళచెరువు ముక్కంటి పట్టణ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు పాశం రామరాజు యాదవ్ పార్ బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు సలిగంటి జానయ్య కాల్వ పెద్ద వేంకటేశ్వరావు చీకురి అంజయ్య తదితరులు పాల్గొన్నారు




## భద్రాచల భద్రగిరి ప్రదక్షిణలో పాల్గొనండి

ప్రజా గొంతుక గజ్వేల్ భద్రాచల దేవస్థానంలో శ్రీరామచంద్రుని జన్మ నక్షత్రం పునర్వసు నక్షత్రం పురస్కరించుకొని గురువారం ఉదయం 6గంటలకు భద్రాచల దేవస్థానం ఆధ్వర్యంలో భద్రగిరి ప్రదక్షణ ఉంటుందని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు తెలిపారు.ఈ దైవ కార్యక్రమంలో భక్తులు పాల్గొని సీతారాముల కృపకు పాత్రులు కావాలన్నారు. రామ నామం అజెయమైందని శ్రీరామ అంటే సమస్త శుభాలు కలుగుతాయన్నారు. రామ నామాన్ని మించిన నామం మరొకటి లేదన్నారు.



# నిధులు వస్తే అభివృద్ధి.,... కానీ నిధులు వస్తే కమిషన్లు కావు తెలుసుకో కమిషన్ రాజు

### సూరంశెట్టి కిషోర్... ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర నియోజకవర్గానికి 10 సంవత్సరాల కాలంలో అభివృద్ధి కొరకు పట్టుమని పది రూపాయలు తీసుకురాని మాజీ నాయకుడు కమిషన్ రాజు మాట్లాడుతూ మధిరలో అండర్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం కొరకు రోడ్లను పగలగొట్టి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి డ్రైనేజీ సిస్టంను సిద్ధం చేస్తుండగా సీసీ రోడ్లు పగలగొట్టారు, విరగగొట్టారు, తారురోడ్లు పగలగొట్టారు, గుంటలమయం చేశారు అంటూ ఓ అమాయకపు మాటలు మాట్లాడుతున్నటువంటి కమిషన్ రాజు అభివృద్ధి అంటే పాడైపోయిన రోడ్లు పగలగొట్టి నూతన రోడ్లు నిర్మించే దశలో గుంటలు పడతాయి రోడ్లను విస్తరణ జరుగుతాయి డ్రైనేజ్ సిస్టంను ఏర్పాటు చేసుకునే క్రమంలో రోడ్లు పగలగొడతారు ప్రజలకు కొంత అసౌకర్యం గా ఉంటుందని మీకు తెలియకపోవచ్చు ! ఎందుకంటే ఈ పది సంవత్సరాల మీరు అటువంటి పనులు చేయించలేదు ,మీరు నిధులను తేలేకపోయారు పనులు చేయించలేకపోయారుకేవలం కొద్దో గొప్పో నిధుల్లో కమిషనర్లు మాత్రమే తీసుకోగలిగారు అందుకనే కమిషన్ ల గురించి బాగా మాట్లాడుతున్నారు నిజంగా మీరు అద్భుతమైనటువంటి ఇంజనీర్? అయితే పాలనపై మంచి పట్టు ఉంటే !మీ నాయకుడు కేసీఆర్ లాగానే గుంటలు తీయకుండా కాళేశ్వరం బ్యారేజ్ కట్టినట్టు రోడ్డు పగలగొట్టకుండానే నూతన రోడ్లు వేపించండి. డ్రైనేజ్ సిస్టం కొరకు రోడ్లు పగలగొట్టకుండానే డ్రైనేజ్ సిస్టం ఏర్పాటు చేసేటువంటి యంత్రాలను నువ్వు మీ కేసీఆర్ కనిపెట్టి ఉంటే అటువంటి యంత్రాలను ప్రవేశపెట్టండి అభివృద్ధి చేయడం చేతగాక నిధులు తేవడం చేతకాక ప్రజలు మిమ్ములను తిరస్కరించి తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్కని ప్రజలు నాలుగో సారి కూడా అఖండ మెజార్టీ కట్టబెట్టి పరిపాలించే అవకాశాన్ని కల్పించారు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ మదిర నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పటికే దాదాపు 4వేల కోట్ల రూపాయల నిధులను తీసుకొచ్చి ముదిగొండ మండలం నుంచి ఎర్రుపాలెం మండలం వరకు రోడ్లు విస్తరణ ఇంటిగ్రేటెడ్ స్కూలు 100 పడకల ఆసుపత్రులు మధిరలో అత్యాధునిక అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తూనే మరోపక్క సన్న బియ్యం పంపిణీ 200 యూనిట్ల వరకు కరెంటు ఉచితంగా, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఈ రోజున లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ రైతులకు రుణమాఫీ రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు ఇవన్నీ ఇచ్చుకుంటూ సగటు పేదవాడు కూడా ఆనందపడే విధంగా ప్రజా రంజకంగా పరిపాలన కొనసాగిస్తుంటే దానిని చూసి ఓర్వలేని నువ్వు కమిషన్ల గురించి రోడ్లు గుంట్ల గురించి మాట్లాడుతున్నావు అసలు నీకు నియోజకవర్గం గురించి కానీ మదిర లో జరిగే అభివృద్ధి గురించి గానీ మాట్లాడే అర్హత నీకు ఉందా ఒకసారి మత్తులో నుంచి బయటికి వచ్చి ఆలోచించి ఇంకొకసారి మాట్లాడు ఇష్టం వచ్చినట్లు నోరు ఉంది కదా అని మాట్లాడితే చూస్తూ ఊరుకునే వారు ఎవరూ లేరు అని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ దుయ్యబట్టారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య ఆవుల కిరణ్ కుమార్ సంపసాల రామకృష్ణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మువ్వా వెంకయ్య బాబు మాజీ సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు దొండపాటి లక్ష్మీనారాయణ పుట్టా పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ విద్యుత్ వినియోగదారుల గ్రీవేన్స్ డే...




(నల్లగొండ జిల్లా ప్రతినిధి )షేక్ షాకీర్ ప్రజా గొంతుక న్యూస్: జులై: 21 విద్యుత్ వినియోగదారుల సమస్యలపై మిర్యాలగూడ, సాగర్ నియోజకవర్గం విద్యుత్ సమస్యల విషయంలో మిర్యాలగూడ డివిజన్ ఆవరణలో ఈనెల 25వ తారీకు శుక్రవారం రోజున ఉదయం 10 గంటల నుండి రెండు గంటల వరకు సి జి ఆర్ ఎఫ్ (కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రా సెల్ ఫోరం) రామాంజ నాయక్ సిజిఎం మరియు మెంబర్ ఫైనాన్స్ వెంకట్ ఎన్ కే కే ఇండిపెండెంట్ నెంబర్ కన్స్యూమర్ గ్రీవెన్స్ రేడ్రా సెల్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించు మిర్యాలగూడ డివిజనల్ ఇంజనీర్ ఎం శ్రీనివాసాచారి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు సమస్యల పరిష్కారానికి రైతులు, వాణిజ్య, గృహ మరియు ఇతర విద్యుత్తు వినియోగదారులు హాజరయ్యేవారు ఆధార్ కార్డ్ కరెంటు బిల్లుల రసీదులు తీసుకొని రావాలని పేర్కొన్నారు



## జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్పలోబోనాల వేడుక

ప్రజా గొంతుక జగద్గిరిగుట్ట ఆశాఢమాస బోనాల పండగను పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ రాజీవ్ గృహకల్ప సముదాయంలోని శ్రీ ఎల్లమ్మ – పోచమ్మ అమ్మవార్ల ఆలయాల్లో కాలనీ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం బోనాల పండగ వైభవంగా నిర్వహించారు.డప్పుసప్పుళ్లు,ఆటపాటలతో,పోతరాజుల విన్యాసాలతో కాలనీ భక్తులందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో, నియమనిష్ఠలతో అమ్మవార్లకు పూజలు నిర్వహించి బోనాలను సమర్పించారు.తదనంతరం అమ్మవార్లకు ఓడిబియ్యం, మొక్కులు సమర్పించుకున్నారు.ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల కుటుంబాలు, రాజీవ్ గృహకల్ప కుటుంబ సభ్యులు, మహిళలు, పిల్లలు భక్తులు, ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగను కలిసిన మహమ్మదాబాద్మండలవాసులు



మహమ్మదాబాద్ జూలై 20 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం వికలాంగులకు 6000 వేల రూపాయలువృద్ధులకు 4000 వేల రూపాయలు పెంచి నెల నెల చేయూత పెన్షన్ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మహబూబ్నగర్లోని క్రౌన్ గార్డెన్ లో నిర్వహించిన చేయూత పెన్షన్ సమావేశానికి విచ్చేసిన పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించిన మహమ్మదాబాద్ మండల వాసులు వి హెచ్ పి హెచ్ రాష్ట్ర నాయకులు దానకారి రవి, విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు నాగరి వేణు గౌడ్,





## ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి

ప్రజా గొంతుక న్యూస్,/చౌటుప్పల్ ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన నారాయణపురం మండలం కడీలబాయి తండవద్ద జరిగింది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం చౌటుప్పల్ మండలంలోని పీపల్ పహాడ్ గ్రామానికి చెందిన దండుగుల రంజిత్ కంప్రెసర్ ట్రాక్టర్ పై డ్రైవర్ గా పనిచేస్తున్నారు.ట్రాక్టర్ పని నిమిత్తం ఆరుట్ల గ్రామానికి వెళ్తుండగా రాచకొండ ప్రాంతంలోని కడీలబాయి తండ మూలమలుపు వద్ద ఎదురుగా డీసీఎం వస్తుండడంతో డాక్టర్ను రోడ్డు దింపే క్రమంలో ప్రమాదవశాత్తు పక్కకు ఉన్న గుంతలో పడిపోయింది.ట్రాక్టర్ బోల్తా పడడంతో రంజిత్ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య ,ముగ్గురు కూతుర్లు ఉన్నారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 22 జులై 2025

# పెండింగ్ ఫీజు రీయంబర్స్మెంట్స్,స్కాలర్షిప్స్ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి.

ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కా"రజినీకాంత్. ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా సోమవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించినారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రజినీకాంత్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 8,154 కోట్ల పెండింగ్ స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్స్ విడుదల చేయాలనీ జిల్లా కమిటి సమావేశంలో డిమాండ్ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో గత 6 సం.ఎరాల నుండిపెండింగ్ ఉన్న 8,154 కోట్ల ఫీజు రీయంబర్స్ మెంట్స్,స్కాలర్ షిప్స్ విడుదల అవ్వక రాష్ట్రంలో విద్యార్థులు, ప్రైవేటు యాజమాన్యాలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఏదుర్కొంటున్నారు. పలు ప్రైవేట్ కళాశాల యాజమాన్యలు వడ్డీలు తెచ్చి మరి విద్యాసంస్థలను నడిపిస్తున్నారు, మరి కొన్ని కళాశాలలో యాజమాన్యలు అయితే బకాయిలు విడుదల అవ్వకపోతే కళాశాలను నడపలేము అని పరీక్షలు బాయ్ కాట్ చేసిన పరిస్థితి ఉంది.ఇంకోపక్క విద్యార్థులు నుండి పెండింగ్ ఫీజులను బలవంతంగా వసూళ్లు చచేస్తున్నారు,అయినప్పటికీ కూడా ప్రభుత్వం స్పందించడం లేదు.మంచిర్యాల జిల్లాలో ఇప్పటికే పలు జూనియర్, డిగ్రీ కళాశాలలు బకాయిలు విడుదల అవ్వక కళాశాలలు నడపలేక మసివేశారు. ప్రస్తుతం ఉన్న కళాశాల మానేజ్మెంట్ కూడా అంతంత మాత్రాన్నే నడిపిస్తున్నారు. కాంగ్రెస్ గత పాలకుల నిర్లక్ష్యంను విమర్శించి వారు అధికారంలోకి వస్తే ఫీజు రీయంబర్స్మెంట్స్ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిందని ఈ పథకాన్ని మరింత పటిష్టమైన పథకంగా రూపోందించి బకాయిలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బకాయిలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో 13 లక్షల మంది విద్యార్థులు బడుగు,బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పై చదువులకు వెళ్ళాలంటే సర్టిఫికెట్స్ కోసం కాలేజీలు చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని కళాశాలలు అయితే ముక్కు పిండి మరి వసూళ్లు చేస్తున్నారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజు బకాయిలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది.గతంలో కూడా అనేకసార్లు ఉన్నత అధికారులకి వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది అంతే కాదు పలు సార్లు కళాశాలలు కూడా బంద్ పెట్టడం జరిగింది. అయినప్పటికీ ప్రభుత్వం ఎలాంటి స్పందన లేదు. కనీసం ఇప్పటికైనా పెండింగ్ లో ఉన్న 8,154 కోట్ల రూపాయల స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్స్ విడుదల చేయాలనీ భారత విద్యార్థి ఫెడరేషన్-(ఎస్ఎఫ్ఐ)మంచిర్యాల జిల్లా కమిటీ కోరుతుంది. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పలుమార్లు మంత్రులకు, ఎమ్మెల్యేలకు, కలెక్టర్లకు, ఉన్నత అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినప్పటికి ఎలాంటి స్పందన లేదు. ప్రతి సంవత్సరం ఇది పద్దతి కొనసాగుతుంది.ఎన్ని ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిన,ప్రభుత్వం స్పందించడం లేదు, గతంలో మంచిర్యాల జిల్లా లో 3సార్లు కలెక్టరేట్ ముట్టడిలు, నిరసలు, ధర్నాలు చేసినప్పటికి ఎలాంటి ప్రయోజనం లేదు,ఫీజులను విడుదల చేయాలి,లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా కోనసాగింపు ఉద్యమం చేస్తాం.ఈ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఆందోళన కార్యక్రమాలలో విద్యార్థిని,విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి పెద్దయతున్న అధికారుల కార్యాలయాలు,ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లను ముట్టడిస్తాం అని చెప్పడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష-కార్యదర్శులు దాగం శ్రీకాంత్, ఈదునూరి అభినవ్, జిల్లా కమిటి సభ్యులు భారత్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.




# బోనాల సందర్భంగా మైసమ్మ అమ్మవారి దర్శించుకున్న బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు

సబ్జిమండి ఏనుగు పై ఘటం ఊరేగింపులో ఉత్సాహంగా పాల్గొన్న మహేందర్ శాలువాతో సత్కారం, తీర్థప్రసాదం అందజేసిన ఆలయ కమిటీ హైదరాబాద్, జూలై 21 (ప్రజా గొంతుక):బోనాల పండుగను పురస్కరించుకుని పాతబస్తీలోని ప్రసిద్ధ ధర్బరు మైసమ్మ దేవాలయాన్ని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు చేవెళ్ల మహేందర్ తన అనుచర బృందంతో కలిసి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, దేవాలయ కమిటీ సభ్యులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించి, తీర్థప్రసాదాలు అందించారు.అనంతరం మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగ, మన సాంప్రదాయ విలువల ప్రతిఫలన. అమ్మవారి కృపతో రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, ఐక్యత, అభివృద్ధి చేకూరాలని ఆకాంక్షిస్తున్నాను," అని తెలిపారు.తరువాత భాగ్యనగర్ సబ్జిమండిలో ఏనుగు పై అమ్మవారి ఘటం ఊరేగింపులో మహేందర్ పాల్గొన్నారు.ఈ ఊరేగింపు భారీ భక్తజన సమూహంతో ఘనంగా సాగింది. మహిళలు, యువత, చిన్నపిల్లలు పెద్దఎత్తున పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని సుసంపన్నం చేశారు. మహేందర్ భక్తులతో కలిసి నడిచారు, అమ్మవారికి నమస్కరించి ఆశీస్సులు పొందారు.



# ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ అక్రమ మద్యం తయారు చేస్తున్న వ్యక్తులపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి

832 లీటర్ల స్పిరిట్ తో పాటు 326 లీటర్ల బ్యాటిల్ లో నింపబడిన 38 కాటన్ల ఎం సి విస్కీ బాటిల్స్ ను స్వాధీనం తెలంగాణ స్టేట్ ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ హుజూర్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది సంయుక్త దాడులు ప్రజా గొంతుక న్యూస్/హుజూర్నగర్తెలంగాణ స్టేట్ ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ అధికారులు సూపర్డెంట్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో హుజూర్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది తో కలసి సంయుక్తంగా దాడులు నిర్వహించడం జరిగింది. మేళ్లచెరువు మండలం రాంపురం గ్రామానికి చెందిన తోట శివ శంకర్, సూర్యప్రకాష్ అను వ్యక్తి ఇల్లు మరియు షెడ్ లో సుమారు 832 లీటర్ల స్పిరిట్ ను నిల్వ చేయడం జరిగింది.ఖాళి బాటిల్స్ లో స్పిరిట్ ను నింపి మూతలు బిగించి నకిలీ లేబుళ్ల ని అతికించి అమ్మకం చేస్తున్నారు ఈ దాడుల లో 832 లీటర్ల స్పిరిట్ తో పాటు 326 లీటర్ల బ్యాటిల్ లో నింపబడిన 38 కాటన్ల ఎం సి విస్కీ బాటిల్స్ ను స్వాధీనంచేసుకోవడమైనది.నకిలీ లేబుల్స్ మరియు ఎక్సైజ్ హీల్స్ తో పాటు స్వాధీనం చేసుకోవడమైనది. ఎక్విప్మెంట్ ని సీజ్ చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు.ఇట్టి కేసు లో తోట శివ శంకర్ తో పాటు దుర్గి కి చెందిన శ్రీరాం మహేష్ షెడ్ ఓనర్ సూర్య ప్రకాష్ పై కేసు నమోదు చేయడమైనది మొదటి వ్యక్తి పరారీ లో వుండగా మిగిలిన వారిని అరెస్టు చేయడమైనది వీరికి స్పిరిట్ లేబుల్స్ కాప్స్ సప్లై చేసిన హైదరాబాద్ కు చెందిన రూతుల శ్రీనివాస్ తో పాటు శ్రీ కృష్ణా ఫార్మా కు చెందిన శివ చరణ్ సింగ్ పై కూడా కేసు నమోదు చేయడమైనదని హుజూర్ నగర్ ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ నాగార్జున రెడ్డి ప్రకటన విడుదల చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ అక్రమ మద్యం తయారు చేస్తున్న వ్యక్తులపై దానికి సహకరిస్తున్న అధికారులపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని మేళ్లచెరువు ప్రజలు కోరుతున్నారు



# ఆదరణ సేవ ఫౌండేషన్ లో పుట్టినరోజు సందర్భంగా అన్నదానం.

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ నందు మధిర వాస్తవ్యులు గోగుల సత్యనారాయణ స్వర్ణలత ( తాతయ్య నాయనమ్మ ) లేటు కుంచాల సాంబశివరావు గురవమ్మ (తాతయ్య అమ్మమ్మ )ముద్దుల మనవరాలు గోగుల క్రాంతి కుమార్ శ్రీమతి శివకుమారి చిరంజీవి దాక్షజ్ఞ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి కేకు కటింగ్ పండ్లు స్వీట్లు మహొన్నతమైన అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు దాక్షజ్ఞ పుట్టినరోజు శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు.మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి



# విద్యార్థినుల ఆరోగ్యం నిలకడగా ఉంది మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా సోమవారం జూలై 21, జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహంలో చదువుతున్న 2 విద్యార్థినిలు అస్వస్థతకు గురికావడంతో వారిని ఆసుపత్రిలో చేర్పించి వైద్య సేవలు అందిస్తున్నామని, వారి ఆరోగ్యం నిలకడగా ఉందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహంలో విద్యనభ్యసిస్తున్న బి. తరుణి (8వ తరగతి) జ్వరంతో, బి. రేవతి (6వ తరగతి) టాన్సిలైటిస్ తో కూడిన జ్వరంతో బాధపడుతుండగా మాతా శిశు ఆసుపత్రిలో చేర్పించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థినిలు ఇద్దరి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని, మీడియా ప్రతినిధులు సందర్శించినప్పుడు వైద్యులు ఈ విషయాన్ని నిర్ధారించారని, చికిత్స కొనసాగుతుందని, ఎ.టి.డి.ఓ., పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారి వెంట ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై కొంత మంది కలుషిత ఆహారం తినడం వల్ల ఇలా జరిగిందని అవాస్తవాలు ప్రచారం చేసి గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని, ఇలాంటి అవాస్తవ, అనాలోచిత చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



# బీసీలకు 42 రిజర్వేషన్ కేటాయించినందుకు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజా గొంతుక/మల్యాల చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీలకు 42% రిజర్వేషన్ కేటాయించినందున సోమవారం మల్యాల మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్ర పటలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమలు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు పనుల గురించి తెలిజేస్తూ రాభోవు స్థానిక ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థి ని భారీ మెజారిటీ తో గెలిపించుకొవాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది. అలాగే అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గారి జన్మదిన సందర్భంగా మల్యాల మండల కేంద్రంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఏ ఎం సి ఛైర్మెన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, దారం ఆది రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, మ్యాక లక్ష్మణ్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నాగులపేట సంజీవ్, బండి రవి, బాలే శ్రీనివాస్, కోలా రాజేశం, కార్యకర్తలు పాల్గొన్నారు.





# మానవత్వం చాటుకున్న మాజీ ఎంపీటీసీఊరుపక్కసరిత, నగేష్.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండలంలోని మేడిచందాపురం గ్రామానికి చెందిన మందారి యాదయ్య గత నాలుగు సంవత్సరాలుగా హెర్నియా హైడ్రో సెల్ తోఅనారోగ్యంగా మంచానికి పరిమితమయ్యాడు. ఆపరేషన్ చేయించుకుందామనుకుంటే డబ్బులు లేక ఇంటికి పరిమితమయ్యాడు ఇట్టి విషయం తెలుసుకున్న మేడిచందాపురం ఎంపీటీసీ ఊరు పక్క సరిత, నగేష్ వారి పరిస్థితిని చూసి వారి కుటుంబానికిఅండగా నిలిచి రూ:లు50 వేల ఆర్థిక సాయం చేసి ఆపరేషన్ పూర్తిగా ఉచితంగా తన సొంత ఖర్చులతో వారి కి ఆరోగ్యం బాగు చేయించి ఇంటికి పంపించారు.

# స్థానిక ఎన్నికలో బీ ఆర్ ఎస్ పార్టీ గెలుపు ఖాయం.. వెలుగు శంకర్

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు రాబోయే స్థానిక ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ సర్పంచ్ అభ్యర్థులు భారీ మెజార్టీ తో గెలుపు ఖాయమని తెలంగాణ రాష్ట్ర ఎరుకల సంఘం ఆర్గనైజేషన్ సెక్రటరీ, బీ ఆర్ ఎస్ నాయకులు వెలుగు శంకర్ అన్నారు సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అభివృద్ధి జరిగిందే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో కాలం వెళ్లబుచ్చుతుందని అన్నారు సాగర్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ చేసిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం కాలయాపన చేస్తుందన్నారు రాబోయేస్థానిక ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో సర్పంచులు ఎంపిటిసిలు పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు



మంగళవారం 22 జులై 2025

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజా

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






# రెండు రూపాయలకే అంగీ ఎగబడ్డ జనం

ప్రజా గొంతుక//నర్సాపూర్ జులై21// ఒక దుకాణదారుడు రెండు రూపాయలకే అంగీ అని ఆఫర్ పెట్టాడు తక్కువ ధర తక్కువ ధర అని విపరీతంగా ప్రచారం చేయడంతో జనం పెద్ద ఎత్తున ఎగబడ్డారు.అతనికి ఏమిచేయాలో అర్థం కాలేదు చేసేది ఏమీ లేక దుకాణం వదిలి వెళ్ళిపోయిన సంఘటన మెదక్ జిల్లా నర్సాపూర్ లో జరిగింది.నర్సాపూర్ పట్టణానికి చెందిన చేతన్ మెన్స్ వేర్ షాపు పట్టణ బస్టాండు ప్రాంతంలో ఉంది గత కొంత కాలంగా షాపును నడుపుతున్నాడు. దుకాణ యజమాని దుకాణంలో సేల్స్ పెంచడం కోసం రెండు రూపాయలకే అంగీ ఆఫర్ గా ఇస్తామని ఇన్స్టాల పెట్టాడు దాంతో పట్టణానికి చెందిన యువకులే కాకుండా మండల పరిధిలోని గ్రామాలకు చెందిన యువకులు పెద్ద ఎత్తున చేతన్ దుకాణం వద్దకు చేరుకున్నారు.వచ్చిన జనాన్ని చూసి చేతన్ 10 నిమిషాలు మాత్రమే ఆఫర్ అని వారికి నచ్చ చెప్పే ప్రయత్నం చేశాడు.వాళ్ళు వినకుండా గొడవకు దిగడంతో జనాన్ని కంట్రోల్ చేయలేక బట్టల దుకాణం బందు చేసి పారిపోయాడు.దాంతో యువకులు దుకాణం వద్ద ఆందోళనచేయడం తో విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ఆందోళన కారులను అక్కడి నుండి పంపించారు

# మంచిర్యాల జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా సోమవారం జిల్లా ప్రొఫెషనల్ ఫోటో వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. జన్మభూమి నగర్ రాముని చెరువు కట్టపై నిర్వహించిన నామినేషన్ లో భాగంగా ఒకే ఒక నామినేషన్ రావడంతో ఎన్నికలు ఏకగ్రీవమైనట్లు ఎలక్షన్ కమిటీ రాష్ట్ర ముఖ్య సలహాదారులు మహిమల కేదార్ రెడ్డి, ఎలగందుల శ్రీనివాస్ ప్రకటించడం జరిగింది



జిల్లా అధ్యక్షులు: అప్పాసు రాము జిల్లా ప్రధాన కార్యదర్శి: పోతరవేని తిరుపతిజిల్లా కోశాధికారి: ముక్కెర శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించటం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్ , పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చందు, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూమన్న,.మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్లకొండ కనకయ్య గౌడ్ గారు,మాజీ జిల్లా అధ్యక్షులు నల్ల సతీష్ కుమార్ ప్రధాన కార్యదర్శి దేవి రవీందర్ కోశాధికారి శ్రీపతి రవి,జిల్లా సలహాదారులు లక్కీ మల్లికార్జున్, పట్టణ అధ్యక్షులు రాజబాబు, ప్రధాన కార్యదర్శి పిన్నం శీను కోశాధికారి నలిగేటి గణేష్ మందమర్రి పట్టణ అధ్యక్షులు పసుల వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి అశోక్, కోశాధికారి బద్రి సతీష్, బెల్లంపల్లి అధ్యక్షులు ఆకుల వేణు, ప్రధాన కార్యదర్శి విజయ్, నస్పూర్ కోశాధికారి రాజా రమేష్ గారు, మంచిర్యాల, జిల మాజీ ఉపాధ్యక్షులు జక్కుల రాజు, పట్టణ కుటుంబ భరోసా ఇంచార్జి నూనె సురేష్, మంచిర్యాల జిల్లా స్పోర్ట్స్ ఇన్చార్జి సుధాకర్ పశువుల రవి, పవన్, విక్టర్ అశోక్,అనిధర్ గాండ్ల మహేష్, గొల్ల కమల్, సనా సతీష్ డ్రోన్ సీన్, దుంద్ర మహేందర్, ప్రాపర్టీ హరీష్, నిహారిక శ్రీనివాస్ శ్వేత శ్రీనివాస్, రామిడి సతీష్,అభి మరియు తదితరులు పాల్గొన్నారు

## బంజారా లంబాడ ప్రజలకు శీతాల పండుగ శుభాకాంక్షలు.. డి ధర్మానాయక్

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి బోడుప్పల్ న్యూస్ బంజారా గిరిజన ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే అతి ముఖ్యమైన పండుగ సీతలపండుగ ఈరోజు ప్రారంభమైనది. ఈ సందర్భంగాబోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బంజారా సేవా సంఘం అధ్యక్షులు డి ధర్మానాయక్ మాట్లాడుతూ శీతల యాడి షినే రామ్ రామ్ బంజారా సీనియర్ సభ్యులకు ప్రతి కాలనీ సభ్యులకు శీతల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.అలాగేప్రతి ఒక్క బంజారా సీనియర్ సభ్యులు పిల్లలు పెద్దల సహకారంతో శీతల పండుగనువిజయవంతం చేయాలని కోరుతున్నాను.సీతల పండుగలో మొదటి అంశం అతి ముఖ్యమైనటువంటి మొదటి భాగం సోమవారం రోజున 21 :7: 2025 బాగ్ వసుల్ల గురించి చర్చించి అనంతరం ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయడం అయినది. అనంతరం 21వ డివిజన్ బాలాజీ హిల్స్ బంజారా సేవా సంఘం అధ్యక్షులు ధర్మానాయక్ మాట్లాడుతూ రెండవ రోజుభక్తిశ్రద్ధలతో నిర్వహించే మరో ముఖ్యమైన ఘట్టం సీతల పండుగ మంగళవారం రోజున12 :10 నిమిషాలకు సమయంలో నిర్వహించే కార్యక్రమాలు అందులో మొదటిది మారమ్మ యాడి,రెండవది తుల్జా యాడి,

మూడవది శీతల యాడి,

నాల్గవది అంబా భవాని,

ఐదవది హింగ్లా యాడి,

ఆరవది ద్వలందగ్ యాడి,

ఏడవది కంకలి యాడి సాత్ యాడి. ఈ కార్యక్రమాలన్నీ భారీ ఎత్తున ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది కావున ప్రతి ఒక్క బంజారా సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనివిజయవంతం చేయగలరు చేయగలరు. ఇంత పెద్ద ఎత్తున జరుగుతున్న ఈ కార్యక్రమానికి విజయవంతంగాపూర్తి చేయడానికి గిరిజన బంజారా ప్రతి ఒక్క సభ్యులు రేపు ఒక్కరోజు మీ ఉద్యోగాలకు సెలవు పెట్టి ప్రతి ఒక్క సభ్యులు ఈ శీతల పండుగలను పాల్గొని విజయవంతం చేయగలరని కోరుతున్నాం. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బి మాన్ సింగ్,ఉపాధ్యక్షులు జయరాం ,సలదారుడు బి శంకర్ నాయక్ ,అదనపు కార్యదర్శి బి రాజేందర్ నాయక్ ,ప్రచార కార్యదర్శి బి హెూతీ రామ్ తదితరులు పాల్గొనడం జరిగినది.







# తెలంగాణ ఆదాయం ఆంధ్రకు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు రైల్వే పరంగా ఇప్పటివరకు సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో సికింద్రాబాద్ డివిజన్లో ఉన్న మధిర రైల్వే స్టేషన్ ను కొత్తగా ఏర్పాటు చేసిన సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధిలో విజయవాడ డివిజన లో కలుపుతున్నారు తద్వారా తెలంగాణ రాష్ట్రం లో ఉన్న మధిర కు రైల్వే పరంగా వచ్చే ఆదాయం ఆంధ్ర ప్రాంతాలు అయిన విజయవాడకు వెళ్తాయిమనకు ట్రైన్స్ కూడా స్టేషన్లో ఆగే పరిస్థితి ఉండదు,, ఇప్పుడు పద్మావతి, కరీంనగర్ ఎక్స్ప్రెస్ లు ఖమ్మం నుండి విజయవాడ వెళ్ళేటప్పుడు మధిర లో అగుతున్నాయి, విజయవాడ నుండి ఖమ్మం వెళ్ళేటప్పుడు ఆగడం లేదు అలా జరగకుండా ఉండాలంటే మధిర లో ఉంటున్నా అందరూ పార్టీలకు అతీతంగా ఏకమై ఈ విషయంలో పోరడం చేయాలి ఆంధ్ర ప్రాంతం అయిన విజయవాడ నుండి రైల్వే ఆపరేషన్స్ ముఖ్యంగా మధిర లో ఆగే రైళ్లు తగ్గే ప్రమాదం రైల్వే పరంగా మధిర సెక్షన్ పరిధి మధిర ( దెందుకూరు మధిర మధ్యలో) నుండి పందిళ్లపల్లి (ఖమ్మం పందిళ్లపల్లి మధ్యలో) వరకు ఉంటుంది.కానీ ఇప్పుడు విజయవాడ డివిజన్ పరిధిలోకి కొండపల్లి నుండి మోటమర్రి వరకు ( అంటే మధిర సెక్షన్లో 8 కిలోమీటర్ల మాత్రమే) కలుపుట వలన ముందు ముందు మధిర రైల్వే స్టేషన్లలో ఆగే రైళ్ల సంఖ్య తగ్గే ప్రమాదం ఉంది.మధిర లో ఉండే ప్రతి ఒక్కరూ పైన చెప్పిన ఆ 8 కిలోమీటర్ల సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోనే ఉండులాగున మనం అందరం కలిసి పోరాటం చేస్తే మనం మధిర ను ఆంధ్ర నుండి కాపాడుకోగలము రోజు మధిర రైల్వే స్టేషన్ నుండి కొన్ని వేల మంది ఉద్యోగులు వ్యాపారులు విద్యార్థులు చేతి పనులు చేసుకొనే వారు రైల్ ప్రయాణం చేస్తున్నారు.ఖమ్మం జిల్లా లో ఖమ్మం తరువాత పెద్ద రైల్వే స్టేషన్ గా ఉన్న మన మధిర ఇక నుండి ఆంధ్ర రాష్ట్ర పరిధిలోకి వెళ్తుంది దీని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క మధిర పౌరుడుది కావున మేల్కొనండి, నిరసనలు తెలియజేయండి.



# ఫుడ్ పాయిజన్ అయిన చిన్నారులను పరామర్శించిన మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడి రవీందర్ మంచిర్యాల జిల్లా సోమవారం మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు మాతా శిశు ఆసుపత్రిలో ఉన్న విద్యార్థులను పరమశించి వాళ్ళ ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు నాలుగు రోజులుగా విద్యార్థినీలు అవస్థకు గురైన కూడా తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకపోవడంతో పాఠశాల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కేసీఆర్ హయాంలో గిరిజన,గురుకుల పాఠశాలలు అంటే ఒక బ్రాండ్,గిరిజన, గురుకుల పాఠశాలలో సీట్ల కోసం మంత్రులు,ఎమ్మెల్యేలతో పిల్లల తల్లిదండ్రులు సిఫారసులు చేయించినా అప్పట్లో సీటు దొరకని పరిస్థితి. కానీ,ఇప్పుడా పరిస్థితి లేదు. కాంగ్రెస్ సర్కారు రాకతో గురుకుల,గిరిజన పాఠశాలల తలరాత తలకిందులైంది అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పాఠశాలల్లో ఇలాంటి సంఘటన జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరినారు



# శివశక్తిపోతురాజుల విన్యాసాలతో చిన్నారుల బోనాల పండుగ...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 21( ప్రజా గుంతక): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బోనం ఎత్తి శివశక్తులు పోతురాజుల విన్యాసాలతో చిన్నారులు పట్టణ ప్రజలను తమ విన్యాసాలతో ఆకట్టుకున్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఎంతో గొప్పగా జరుపుకునే బోనాల పండుగను గద్వాల విద్యార్థులు బోనమెత్తి,పలువేశదారణలు వేసి, శివమెత్తి బహుశవాణి వినిపిం చారు.పోతురాజు వేషాదరణలో విద్యార్థినులు బోనమెత్తుకొని గద్వాల పట్టణంలో పురవీధుల గుండా ఊరేగింపుతో అందర్నీ ఆకర్షించుకు న్నారు.గద్వాల పట్టణ ప్రజలకు తెలంగాణ రాష్ట్రప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.




# రాజకీయ చైతన్యమే సమస్యల పరిష్కారానికి మార్గం నాగర్జున.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజకీయ చైతన్యం అత్యవసరమని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగార్జున అన్నారు. మునుగోడు నియోజకవర్గం స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జులై 25న ,మర్రిగూడలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు .ఈ తరగతుల్లో రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్, సోషల్ మీడియా రాష్ట్ర ఇన్చార్జి పిట్టల రవి బోధన చేయనున్నారని పేర్కొన్నారు . కార్యకర్తలు విస్తృతంగా హాజరై ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య పాల్గొన్నారు.



# ఎల్ గోవిందాపురం గ్రామంలోని రైతు వేదిక పరిస్థితి

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు రెండు సంవత్సరాల నుంచి వినతి పత్రం అందజేస్తున్న పట్టించుకోని అధికారులు బోనకల్ మండలపరిధిలో గల గోవిందపురం ఎల్ గ్రామంలో చిన్నపాటి వర్షానికి మునిగిపోయి వర్షపు నీరు ఊరు మీద పడి కొంతమంది ఇల్లులు కోతకు మరియు వరదపడి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. రెండు సంవత్సరాల నుంచి ఈ వర్షపు నీరునిలవడం వల్ల విష జ్వరాలు డెంగ్యూ లాంటి జబ్బులకు గురైనారు గోవిందపురంలోని హెల్త్ డిపార్ట్మెంట్ క్యాంపులు కూడా పెట్టి ఇక్కడ వైద్యం చేశారు. ఈ వరద నీరు నిల్వ ఉండటం వల్ల రైతు వేదిక ముంపులకు గురవుతుంది రెండు సంవత్సరాల నుంచి ఎంపీడీవో ఎం పి ఓ గ్రామ ప్రజలు వినతి పత్రం ఇచ్చిన పట్టించుకోలేదు దీనికి శాశ్వత పరిష్కారం చేయాలని గోవిందాపురం గ్రామస్తులు కోరుకుంటున్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 22 జులై 2025

# వచ్చే స్థానిక ఎలక్షన్లకు కార్యకర్తలకు

# గెలుపే లక్ష్యంగా దిశానిర్దేశం



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి


వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అలంకాని పేట వెంకటాపురం బొల్లికొండ గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కార్యకర్తలు పనిచేయాలని దిశా నిర్దేశం చేసిన రావుల హరీష్ రెడ్డి పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ మండలంలోని బోల్లికొండ అలంకాని పేట వెంకటాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్ ,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేజర్ గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ కుసుమ చెన్నకేశవులు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు లౌడీయ తిరుమల్, ఆవుల శ్రీనివాస్ ,ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రావుల హరీష్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్ళాలని అర్హులందరికీ ప్రతిఒక్క సంక్షేమ పథకాన్ని అందించడమే ధ్యేయంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని రానున్న రోజుల్లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా కంటికి రెప్పలా కాపాడుకుంటామని కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి పట్టుకొమ్మలు అన్నారు కార్యకర్తలు చేస్తున్న కృషిని అధిష్టానం ఎప్పటికప్పుడు గుర్తిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో బొల్లికొండ అలంకాని పేట వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రు నాయక్, బొల్లికొండ మాజీ సర్పంచ్ బానోత్ శ్రీధర్ నాయక్ , గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు డప్పు వెంకన్న, బీష్మాచారి, బనోత్ వెంకన్న, డప్పు గోపి, నెహ్రూ, వెంకన్న, మధర్, రవి, భీష్మచారి, సాయిలు ,సంతోష్, బాలాజీ, హీరమన్, భద్రు ,రాంపల్లి శ్రవణ్, మాదాసు రామ్మూర్తి సముద్రాల మల్లయ్య, గాజుల కృష్ణ ,సముద్రాల కనకయ్య, సాకలి ఉప్పలయ్య ,ఈడంపాక ప్రకాశం, ఎడ్ల సురేందర్, కోల నరేష్ ,గుంటుక కొండల్, మాదాసి సుధాకర్, కోరుకొండ యాకయ్య, కొమ్ము దయాకర్ ,మైల్ వెంకన్న, మాదాసు సారంగం, వంగాల బాబు, బండారి అనిల్, రాజనాల సంపత్, జాటర్ హత్య నాయక్ ,బండారి సత్యం, మల్లం మల్లయ్య ,మాచర్ల శేషగిరి, సుంకరి వాసు ,కొండపల్లి సురేందర్, గుజేటి ప్రభాకర్, పోలబోయిన వెంకన్న, జాటోత్ అఖిల్, బొమ్మగాని యాదగిరి, తదితరులు పాల్గొన్నారు





# సంక్షేమం- అభివృద్ధి-సుపరిపాలన - ఆత్మగౌరవం కాంగ్రెస్ సర్కార్ మార్క్

బీపీ నాయక్.... ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావురాష్ట్రం లో రేషన్ కార్డుల బోనాల జాతర తెలంగాణ రాష్ట్ర సంక్షేమ చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టాన్ని గుర్తిస్తూ గౌరవ ఉపముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క కొత్త రేషన్ కార్డుల పంపిణీని మధిర నియోజకవర్గంలో బోనకల్ మండల కేంద్రం నుండి ప్రారంభించారు ఇది దాదాపు ఒక దశాబ్ద కాలం నిరీక్షణ తర్వాత ఆహార భద్రతను నిర్ధారించే ఒక మైలురాయిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్ పలు లబ్ధిదారులకు ఆహార భద్రత రేషన్ కార్డులను అందజేశారు. తెలంగాణ యొక్క ఫ్లాగ్‌షిప్ ఉచిత ఫైన్ రైస్ పథకం ద్వారా 3.10 కోట్ల మందికి అంటే రాష్ట్ర జనాభాలో సుమారు 84% మందికి, నెలకు ఒక్కో వ్యక్తికి 6 కిలోల బియ్యం ఫెయిర్ ప్రైస్ షాపుల ద్వారా అందించబడుతుంది, దీనికి సంవత్సరానికి ?13,000 కోట్లకు పైగా ఖర్చు అవుతుంది. ఈ కార్యక్రమం గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆహార భద్రత మరియు రేషన్ కార్డు నమోదును నిర్లక్ష్యం చేసిందనే విమర్శల నేపథ్యంలో ముఖ్యమైనది. 2014లో తెలంగాణ ఏర్పడినప్పుడు 89.73 లక్షల వైట్ రేషన్ కార్డులు ఉండగా బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం 49,000 కొత్త కార్డులను మాత్రమే జోడించిందని అది కూడా ఎక్కువగా ఉప ఎన్నికల సమయంలోనే జరిగిందని బీపీ నాయక్ విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లక్షలాది కొత్త దరఖాస్తులను స్వీకరించి వాటిని మిషన్ మోడ్‌లో పరిష్కరిస్తోంది ఇది సమానత్వపు వృద్ధి మరియు సామాజిక సంక్షేమం పట్ల ప్రభుత్వ నిబద్ధతను చాటుతుందని బీపీ నాయక్ అన్నారు.



# మాల మహానాడు నాగార్జునసాగర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా మర్రి వెంకన్న..

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు గుర్రంపోడు మండలం పాల్వాయి గ్రామానికి చెందిన మర్రి వెంకన్న ను మాల మహానాడు నాగర్జునసాగర్ నియోజకవర్గఉపాధ్యక్షులు గా నియమించినట్లు మాల మహానాడు జిల్లా అధ్యక్షుడులకుమాల మధుబాబు తెలిపారుఈ సందర్భంగా వెంకన్న మాట్లాడు తు మాలలకు ప్రభుత్వం అందిచే పథకాల కోసం కృషి చేస్తానని, మాలల హక్కుల కోసం పోరాటం నిర్వహిస్తానని అన్నారు వెంకన్న నియామకం పట్ల సంఘం మండల అధ్యక్షులు సాల్వాది ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి గోగు జగన్, గోగు రమేష్, సాల్వది రజినీకాంత్, కాశీమల్ల నగేష్ మాదరి రమేష్ హర్షం వ్యక్తం చేశారు.

# తెలంగాణ ఉద్యమకారుడు , బహుజన మేధావి , ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ మృతిపట్ల , బీసీ సంఘాలు సంతాపం

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

మంచిర్యాల సోమవారం తెలంగాణ ఉద్యమకారుడు ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ మృతి పట్ల ఐబి చౌరస్తాలో తీన్మార్ మల్లన్న టీం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ, బీసీ జేఏసీ వడ్డేపల్లి మనోహర్ , బిసి సమాజ్ ఉమ్మడిజిల్లా అధ్యక్షులు నారెడ్ల శ్రీనివాస్, బిసి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ వివిధ బిసి సంఘాల ఆధ్వర్యంలో సంతాప సభ ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ . . ఒక జర్నలిస్టు గా తన జీవితాన్ని ప్రారంభించి , కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించి తెలంగాణ సమాజం కొరకు తన ఉద్యోగాన్ని వదిలి తెలంగాణా సాధనకై కొట్లాడిన బహుజన మేధావి ప్రొఫెసర్ ప్రభంజనం యాదవ్ అని గుర్తుచేశారు . మహాత్మ జ్యోతిబా పూలే , బిఆర్ అంబెద్కర్ ల ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం కొరకై పోరాడిన వ్యక్తి ప్రభంజనం యాదవ్ అని తెలిపారు. ఆయన పోరాటాలను గుర్తుచేస్తూ ప్రస్తుతం జరుగుతున్నా సామాజిక న్యాయం కొరకై ప్రతిఒక్కరు ముందుకు రావాలని . బహుజన మేధావుల ఆశయ సాధనకై మనవంతు పోరాటం చెయ్యాలని మన హక్కులను మనం సాధించుకోవాలని తెలిపారు . అనంతరం ప్రొఫెసర్ ప్రభంజనం యాదవ్ చిత్రపటానికి మూలమాల వేసి వారికి ఘన నివాళులు తెలిపారు . ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి దాస్యపు దీపక్ , కార్యదర్శి పాడాల శివతేజ వివిధ బిసి సంఘాల నాయకులు గజెల్లి వెంకన్న, రాజన్న యాదవ్, నామిని రాజన్న, మాదాసు రాజేష్, దురిశెట్టి రాజేంద్రప్రసాద్, భీమ్సేన్, దాంసరి రాజన్న చారి, అంకం సతీష్, సల్మాన్ ఖాన్, పెద్దల్ల చంద్రకాంత్, ఎండి లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.



# చండూరు మున్సిపాలిటీలో కంపు బాబోయ్.



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): చండూరు మున్సిపాలిటీ పరిధిలో వర్షపు నీరు డ్రైనేజీ నీరు కలిసి తమై రోడ్లపై పారడంతో దుర్గంధం వాసనవెదజలుతుందని చండూరు మండలంలో నీ ,వివిధగ్రామ ప్రజలు పాదాచార్యులు, వాహనాదారులకు , రాకపోకలకు ఇబ్బంది అవుతుందని, ప్రజలువాపోతున్నారు .రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు తొవ్విన ప్రాంతంలో పూన రుద్ధరణన జరగకపోవడంతో పరిస్థితి మరింత దయనియముగా మారిందని స్థానికులు చెబుతున్నారు .అధికారులు వెంటనే స్పందించి రోడ్డును పూర్తి చేయాలని ప్రజలు ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నారు.

# రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా హాస్పిటల్ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సీ.ఎం.వో డాక్టర్ ఆర్ కిరణ్ రాజ్.



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ సోమవారం చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆర్. కిరణ్ రాజ్ ఏరియా హాస్పిటల్ ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు వార్డులను సందర్శించి పేషెంట్లకు సరైన చికిత్సలు అందుతున్నాయా లేవా అని ఆరా తీశారు. అలాగే ఎమర్జెన్సీ వార్డు, సెంట్రల్ ఫార్మసీ, కిచెన్లను తనిఖీ చేసి పలు సూచనలను చేశారు. పేషంట్లను మర్యాదపూర్వకంగా రిసీవ్ చేసుకోవాలని అలాగే డ్యూటీ విషయంలో క్రమశిక్షణతో నిర్వహించాలని సంస్థకు మంచిపేరుతీసుకురావాలంటే అది క్రమశిక్షణతో కూడిన విధి నిర్వహణతోనే సాధ్యమవుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారుఈ కార్యక్రమము లో డి.వై.సీ.ఎం.వో ప్రసన్న కుమార్, సీనియర్ పి.ఓ ఎండి మదర్ సాహెబ్, మ్యాట్రాన్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు




# ఘనంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడి జన్మదినం వేడుకలు...

ఎర్రవల్లి మండలకాంగ్రెస్ పార్టీ నాయకులు.ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా. అఖిల భారత కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడుమల్లికార్జునఖర్గేజన్మదినవేడుకను కాంగ్రెస్ నాయకులు ఘనంగానిర్వహించారు.మండలపరిధిలోనిజింకలపల్లి కంపెనీదగ్గరఉన్న కాంగ్రెస్,పార్టీకార్యాలయంలో ఖర్గే జన్మదినం సందర్భంగా రాజకీయ చాణుక్యచతురతకలిగినఓటమిఎరుగనినేతగా అంచలంచెలుగా ఎదిగి ఏఐసీసీఅధ్యక్షుడిస్థాయికి ఎదిగారన్నారనీఈ సందర్భంగాకాంగ్రెస్,పార్టీనాయకులుమల్లికార్జున ఖర్గే కొనియాడారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ మండలపార్టీఅధ్యక్షుడు వెంకటేష్యాదవ్,సీనియర్ నాయకులుమునగాల లక్ష్మీనారాయణ రెడ్డి, ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగులరవి,పెద్దదిన్నెమాజీ ఎంపీటీసీ సోమిరెడ్డి, మునగాలమధుసూదన్ రెడ్డితదితరులుపాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## జనావాసాలలోనీ డంపింగ్ యార్డ్ ను తొలగించాలి.సిపిఎం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో గల సాయి నగర్ విజయ కాలనీ గ్రామ ప్రజల నివాసాల దగ్గర్లో ఉన్న డంపింగ్ యార్డ్ ను వెంటనే తొలగించాలని సిపిఐ (ఎం) పార్టీ డిమాండ్ చేసింది. సోమవారం చర్ల పర్యటనకు వచ్చిన భద్రాచలం చేస్తున్న సభ్యులు తెల్లం వెంకటరావు ని కలసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించడం జరిగింది. సందర్భంగా మండల కార్యదర్శి మచ్చ రామారావు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అనేక సమస్యలు పేరుకొని ఉన్నాయని,సమస్యలు అధికారుల దృష్టికి తీసుకు వెళ్తే నిధులు లేవని సమాధానం చెబుతున్నారని, వెంటనే స్పందించి మెజర్ గ్రామపంచాయతీ పరిధిలో అంబేద్కర్ నగర్ డ్రైనేజీ సమస్య తీర్చాలని మండల లో పేర్కొన్న సమస్యలను తీర్చాలని ఆయన తెలిపారు. అదేవిధంగా ఎంపీడీవో ఆఫీస్ నుండి గురుదేవ్ పాఠశాలకు వెళ్లే రహదారి చినుకు పడితే చెరువు లాగా మారుతుందని ఆ సమస్య జటిలంగా ఉందని ఆయన ఎమ్మెల్యేకు దృష్టికి తీసుకువెళ్లారు.మేజర్ పంచాయతీ పరిధిలో గల డంపింగ్ యార్డ్ వలన సాయి నగర్ విజయ కాలనీ ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఆయన తెలిపారు.డంపింగ్ యార్డ్ వలన వచ్చే దుర్వాసన వలన అక్కడ ప్రజలకు శ్వాసకోశ సంబంధిత వ్యాధులు ప్రబలుతున్నాయని,ఈగల దోమల కారణంగా డయేరియా మలేరియా డెంగ్యూ వంటి విష జ్వరాలు ఈ ప్రాంత ప్రజలు హాస్పటల్ పాలవుతున్నారని ఆయన తెలిపారు.వైద్య ఖర్చుల కోసం వేల రూపాయలు ఖర్చు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొని ఉందని ఆయన తెలిపారు .ఎమ్మెల్యే వెంటనే చొరవి చూపించాలని ఆయన శాసనసభ్యుల్ని కోరారు. దరఖాస్తు ఇచ్చిన వారిలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు కారం నరేష్ ,మాజీ13వ వార్డ్ నెంబర్ దొడ్డి హరినాగ వర్మ,గ్రామస్తులు ఎజ్జి నరసింహ రావు,దున్న శివ సాయి పాల్గొన్నారు.

# దేశీ చాయి స్టాల్ ను ప్రారంభించి

## ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రజా గొంతుక న్యూస్. 21 07 2025




మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని సోమవారం నాడు దేశిచాయి స్టాల్ ను ప్రారంభించినఅనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీసీ డిక్లరేషన్ పేరిట హామీ ఇచ్చి 42% రిజర్వేషన్ అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను అనగదొక్కే విధంగా వంచిస్తుందనిఆమెవిమర్శించారు..ఎన్నికల ముందు ప్రతి రైతుకు పూర్తిస్థాయి రుణమాఫీ చేస్తామని నమ్మించి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినతర్వాత కొందరికి రుణమాఫీ చేసి చేతులు దులుపుకున్నారు తప్పితే పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేకపోయారు ఎకరాకు 7500 రైతు భరోసా వేస్తామని రెండు పంటల రైతు భరోసా ఎగ్గొట్టి ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ది పొందాలని ఆధారబాదరగా అందరికీ రైతు భరోసా రైతుల ఖాతాలో వేశారని ఒకప్పుడు చెట్లకు గుట్టలకు పుట్టలకు రైతుబంధు ఇస్తున్నాడు కేసీఆర్ అని విమర్శించిన వారు మరి ఇప్పుడు ఎందుకు అందరికీ రైతు భరోసా ఎందుకు వేస్తున్నారని పత్రికా ముఖంగా ప్రశ్నిస్తున్నాని ఆమె మండిపడ్డారు వర్షాకాలం ప్రారంభ సమయం నుండి ఎరువుల కోసం నేటివరకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా కానీ పరిపాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుందని రైతుల గురించి ఆలోచించడం లేదని సకాలంలో నాట్లప్పుడు ఎరువులు దొరకక రైతులు ఇబ్బంది పడుతున్న కానీ సరిపడా ఎరువుల సదుపాయని అందుబాటులో ఉంచలేక పోయింది ఈ ప్రభుత్వం ఇప్పటికీ కూడా ఎరువుల కోసం రైతులు ఆధార్ కార్డులు చెప్పులు పెట్టుకునే వరసలో నిలబడ్డ కనీసం ప్రభుత్వం స్పందించకపోవడం శోచాని ఏమని ఆమె అన్నారు నర్సాపూర్ నియోజకవర్గంలో చిలిపిచేడ్ కొల్చారం మండలాలకు సింగూర్ నీళ్లు విడుదల చేస్తే గణపురం ఆయకట్టపూరి స్థాయిలో నింపి రైతులకు నీళ్లు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు కొండపోచమ్మ సాగర్ ద్వారాహల్దీ ప్రాజెక్టులోకి నీళ్లు వదిలి వెల్దుర్తి కొల్చారం మండలాలకు అటు మెదక్ నియోజకవర్గ చెందిన రైతులకు నీళ్లు ఇవ్వాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుందని ఆమె తెలియజేశారు రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి ఎంపీపీ వార్డు సభ్యులతో సహా బి ఆర్ ఎస్ పార్టీ కైవాసం చేసుకోవడం ఖాయమని ఆమె జోష్యం చెప్పారు స్థానిక సంస్థ ఎన్నికలతో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్ర ప్రజలు స్వస్తి చెప్పే ఆలోచనలోనే ఉన్నారని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల టిఆర్ఎస్అధ్యక్షుడు భూపాల్ రెడ్డి మాజీ జడ్పిటిసి రమేష్ గౌడ్ మాజీఎంపీటీసీ వెన్నవరం మోహన్ రెడ్డి మెదక్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు జగ్గా అశోక్ గౌడ్ వెన్నవరం శ్రీనివాస్ రెడ్డి కోపరేటివ్ డైరెక్టర్రమేష్ చందర్ పలు గ్రామాల మాజీ సర్పంచులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వర్షాలపట్లప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై జగదీశ్



తిరుమలాయపాలెం.ప్రజా గొంతుక: ఆకాలంగా కురుస్తున్న వర్షాలపట్ల తిరుమలాయపాలెం మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సోమవారం ఎస్సై కూచిపుడి జగదీశ్ అన్నారు.వాతావరణ శాఖ సూచనల ప్రకారం.. మరో మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని తెలిపారు.కావున మండలంలోని లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే వారితోపాటు,చెరువులు, కుంటలకు సమీపంలో నివాసం ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై జగదీశ్ కోరారు.ఈ సమయంలో ఎవరుకుడా చేపలకు వేటకు వెళ్లకూడదని,ఇనుప విద్యుత్ స్తంభాలు తాకరాదని,గృహం విద్యుత్ వినియోగంలో జాగ్రత్తల అవసరమని సూచించారు.ఎక్కడైనా వాగులు, కాలువలు పొంగి పొర్లిన,ఏవైనా ప్రమాదాలు సంభవించిన వెంటనే సెల్: 87126 59136-8712659137 నెంబర్ల ద్వారా సమాచారం తెలపాలని కోరారు.



## బైబిల్స్ దహనం చేసిన దుండగులను అరెస్ట్ చేసిన

తెలంగాణ ప్రభుత్వనికి పోలీస్ లకు కృతజ్ఞతలు క్రైస్తవ రాష్ట్ర నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: స్థానిక హుజూర్ నగర్ పట్టణంలో ని హాల్ నందు హుజూర్ నగర్ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. మేసా దేవసహాయం ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్, సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. గడ్డం డేవిడ్ రాజు మాట్లాడుతూ ఇటీవల కాలంలో దుండగులు, మతోన్మాదులు ఇల్లేందులో బైబిల్స్ తగలబెట్టటం హెయమైన చర్య అనీ, మతస్వేచ్ఛ అన్నీ మతాలకు రాజ్యాంగం కల్పించిన హక్కు అనీ,పర మత సహనం కలిగి ప్రతి ఒక్కరూ ఉండాలని, ప్రభుత్వం వెంటనే స్పందించి దోషులను ఆరెస్ట్ చేయడం పట్ల హార్షం వ్యక్తం చేస్తూ, తెలంగాణ పోలీసులకు, ప్రభుత్వంనికి కృతజ్ఞతలు తెలిపారు. మరల ఇలాంటి సంఘటనలు పునరవృతం కాకుండా తెలంగాణ ప్రభుత్వం,పోలీస్ శాఖ, డీజీపీ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రల కో ఆర్డినేటర్ పాస్టర్ సి. హెచ్. శ్యామ్ ప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షులు రెవ. అన్నేపాక రవికాంత్,బిషప్ ముల్లంగి జాకబ్ రాజు, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు రెవ. జలగం జేమ్స్, హుజూర్నగర్ పాస్టర్స్ చైర్మన్ రెవ తలకప్పల సుధాకర్, హుజూర్నగర్ నియోజకవర్గ సెక్రటరీ రెవ. పాతకోటి దేవదానం,పాస్టర్ ఉటుకూరి రాజు, హుజూర్నగర్ మండల అధ్యక్షులు డికెన్ ఫాదర్ పి. ఆమోస్, రెవ. బొక్క ఏలీయా రాజు,రెవ. ఏర్పుల క్రిస్టోఫర్,కొండేటి లాజర్, రెవ సి. హెచ్. కిరణ్ కుమార్,రూబెన్, యల్క ప్రభాకర్, భాస్కర్, మార్క్ తదితరులు పాల్గొన్నారు

## సీఎం సహాయనిధి పేదలకు పెన్నిధి.

మద్దూరు,మండలం::ప్రజాగొంతుక,ప్రతినిధి::(ఏలూరి,బాలకృష్ణ) జులై:21:పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు, చేర్యాల పట్టణ కేంద్రంలో సోమవారం రోజు సిద్దిపేట జిల్లా, దూల్మిట్ట మండలం, కొండాపూర్ గ్రామానికి చెందిన బి.జె.పి మండల పార్టీ అధ్యక్షుడు కోడం యాదగిరి తన



కుమారుడు సీరాజు కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలందరిని తనవాళ్లుగా భావించి విద్య మరియు వైద్య పరంగా తన సొంత సంస్థల ద్వారా సొంత ఖర్చులతో సేవలందించిన ఏకైక వ్యక్తి పల్లా అని అన్నారు, నిత్యం జనగామ నియోజకవర్గ ప్రజల గురించి తపించే పల్లా రాజేశ్వర్ రెడ్డి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని పల్లా అభిమానులు వారి ఇష్ట దైవాన్ని వేడుకున్నారు, ఈ కార్యక్రమం లో దూల్మిట్ట బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మంద యాదగిరి, చేర్యాల పట్టణ పార్టీ అధ్యక్షులు ముత్యాల నాగేశ్వరరావు, యూత్ ఇంచార్జి శివ గారి అంజయ్య, పట్టణ కార్యదర్శి బురగొని తిరుపతి గౌడ్, కందుకూరి సిద్ధి లింగం గుప్తా, నాలుగో వార్డ్ అధ్యక్షుడు కాసెట్టి భాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు సంఘటితంగా సమస్యలు పరిష్కరించుకోవాలి

తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ ద్వితీయ మహాసభలో వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి ప్రజా గొంతుక న్యూస్, (జులై 21)సూర్యాపేట:





వర్కింగ్ జర్నలిస్టులందరూ సంఘటితంగా ఉండి సమస్యను పరిష్కరించుకోవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్ బాగ్లింగంపల్లి లో గల సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన ద్వితీయ మహాసభలో పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టులు ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేసి ప్రజా సమస్యలు ప్రభుత్వానికి తీసుకువెళ్లడమే కాకుండా తమ గురించి తమ కుటుంబం గురించి ఆలోచించుకోవాలని సూచించారు.ప్రభుత్వం నుండి జర్నలిస్టుల హక్కులు సాధించుకోనేందుకు అందరూ కృషి చేయాలని యూనియన్లకు అసోసియేషన్లకు అతీతంగా కృషి చేయాలని అన్నారు. తమ ప్రధాన డిమాండ్లైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలాలు ఇవ్వాలి లేదా ఇల్లు కట్టించి ఇవ్వాలని కోరారు.అదేవిధంగా ప్రతి జర్నలిస్టు కుటుంబానికి అన్ని ఆసుపత్రిలో చెల్లుబాటు అయ్యే విధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు.అంతేకాకుంకేంద్ర ప్రభుత్వం నుండి ప్రతి జర్నలిస్టుకు కుటుంబానికి ఏడాదికి నాలుగు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ప్రతిరోజు ఒక లీటర్ పెట్రోల్ ఇవ్వాలని కోరారు. ఎలాంటి వేతనాలు లేకుండా వార్తల సేకరణ అందిస్తున్న జర్నలిస్టులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహకారం అందే విధంగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ విషయంలో గతంలో రాష్ట్ర మంత్రులకు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని గుర్తు చేశారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేంతవరకు తమ ఉద్యమం కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. మాట్లాడిన అనంతరం అసోసియేషన్ తరపున రెండు లక్షల బీమా పథకానికి సంబంధించిన బాండును రిలీజ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దుర్గం బాలు, రాష్ట్ర కోశాధికారి కొరివి సతీష్ యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గట్టిగుండ్ల రాము, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోట్టే నాగరాజు యాదవ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి నరసింహులు, రాష్ట్ర న్యాయ సలహాదారులు రామకృష్ణ, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ రామకృష్ణారెడ్డి, సూర్యాపేట మెదక్ హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల అధ్యక్షులు గుంటి శ్రీనివాస్, చేపూరి సాయిబాబు, కొండ శ్రీనివాస్, రాకేష్ కుమార్ లతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ నియోజకవర్గాల అధ్యక్షులు కార్యదర్శులు మండలాల జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం
22 జులై 2025

# మత్తు పదార్థాల విక్రయాలపై కఠిన చర్యలు

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం హెచ్చరిక జమ్మికుంట పట్టణ ఇన్స్పెక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట ప్రతినిధి/ రాజు యాదవ్



నిషేధిత మత్తు పదార్థాల విక్రయాలపై కఠిన చర్యలు తప్పవని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం హెచ్చరించారు. కమిషనరేట్ పరిధిలో నార్కోటిక్ సెల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు.నార్కోటిక్ జాగిలం 'లియో'తో జిల్లా కేంద్రంలో తనిఖీలను ముమ్మరం చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఇందులో భాగంగా, కమిషనరేట్ పరిధిలో నిషేధిత గంజాయి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడానికి జమ్మికుంట పట్టణ ఠాణా పోలీసులు సోమవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. జమ్మికుంట ఇన్స్పెక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్, బస్టాండ్, పార్సిల్ కార్యాలయాలు, కిరాణా షాపులు, పాన్ షాపులు వంటి ప్రాంతాల్లో ఈ తనిఖీలు జరిగాయి. నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ జాగిలం, డాగ్ హ్యాండ్లర్ కానిస్టేబుల్ ఎ. శంకర్ కూడా ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.ప్రజలు బాధ్యతా యుతంగా వ్యవహరించి, ఎవరైనా వ్యక్తుల వద్ద ప్రభుత్వం నిషేధించిన గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు ఉన్నా, వాటిని విక్రయిస్తున్నట్లు సమాచారం ఉన్నా వెంటనే డయల్ 100కు డయల్ చేయాలని లేదా స్థానిక పోలీసులకు తెలియజేయాలని కమిషనర్ గౌస్ ఆలం విజ్ఞప్తి చేశారు. కమిషనరేట్ వ్యాప్తంగా ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

# కొత్తగూడెం ఏరియాలో స్ట్రక్చర్ కమిటీ సమావేశం



ప్రజా గొంతుక న్యూస్ , జూలై 21 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు మరియు ప్రాతినిధ్య సంఘాల సభ్యులతో వేర్వేరుగా స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాలకు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు అధ్యక్షత వహించారు.గుర్తింపు మరియు ప్రాతినిధ్య సంఘం సభ్యులు సమర్పించిన డిమాండ్లపై జీఎం షాలేం రాజు, సమావేశానికి హాజరైన సంబంధిత అధికారులతో కూలంకషంగా చర్చించారు. ఈ డిమాండ్ల అమలు సాధ్యసాధ్యాలను పరిశీలించి, ఏరియా పరిధిలో పరిష్కరించదగిన డిమాండ్లను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జీఎం తో పాటు, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ తరపున కొత్తగూడెం ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె. గట్టయ్య, సత్తుపల్లి ఏరియా ప్రతినిధి సముద్రాల సుధాకర్, స్ట్రక్చర్ కమిటీ మెంబర్ ఉమాయిన్ పాల్గొన్నారు. ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ స్ట్రక్చర్ కమిటీ నందు వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ టి. నాగరాజు, స్ట్రక్చర్ కమిటీ మెంబర్ జి. సీతారామరాజు హాజరయ్యారు.యాజమాన్య ప్రతినిధులుగా ఎస్ఓటు జీఎం జి.వి. కోటిరెడ్డి, డీజీఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, జీకే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. శ్రీ రమేష్, జెవిఆర్ ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్. ప్రహ్లాద్, కిష్టారం ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి. నరసింహారావు, డీజీఎం (ఐఈడి) ఎన్. యోహన్, డీజీఎం (ఈ%డ%ఎం) ఏరియా వర్క్ షాప్ టి. శ్రీకాంత్, ఏరియా స్టోర్స్ ఇన్ఛార్జ్ లక్ష్మణమూర్తి, ఇన్ఛార్జ్ ఆర్.సి.హెచ్.పి ఎస్.కె. కరీముల్లా, డివైఎస్ఈ (సివిల్) అచ్యుతరామయ్య, మెడికల్ సూపరింటెండెంట్ ఎం. పరశురాములు, ఏరియా స్టేట్స్ ఆఫీసర్ బి. తౌరియా, డివైపిఎం (పర్సనల్) గోవర్ధన హరీష్, సీనియర్ పిఓలు కె. దేవదాస్, అధికారులు డి. కావ్య, కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలి

## ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి





ప్రజా గొంతుక//నర్సాపూర్ జులై21//అమ్మ ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని,వర్షాలు బాగా పడి పంటలు బాగా పండాలని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. ఆషాఢ మాసం బోనాల పండుగ ను పురస్కరించుకుని నర్సాపూర్ పట్టణంలో సోమవారం జరిగిన బోనాల పండుగ లో పాల్గొన్నారు.అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ అమ్మ ఆశీస్సుల తో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, పాడిపంటలు మంచిగా పండి రైతన్నలు చల్లగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యే ను శాలువాలతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపాలిటీ మాజీ ఛైర్మన్ అశోక్ గౌడ్,వైస్ చైర్మన్ నయేముద్దిన్, శేఖర్,భిక్షపతి, రామచందర్,ఆంజనేయులు,సూరారం నర్సింలు,నవీన్,తదితరులు పాల్గొన్నారు




# మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన మాజీ ఎంపిటిసి రొండి రాజు

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ నియోజకవర్గ ప్రతినిధిప్రసాద్:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన హనుమకొండ నాగరాజు తల్లి హనుమకొండ శాంతమ్మ అలియాస్ కూరగాయల శాంతమ్మ అనారోగ్యంతో ఆదివారం మరణించగా విషయం తెలుసుకున్న మాజీ ఎంపిటిసి రొండి రాజు వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇసంపల్లి జాను గజ్జల సుమన్ హనుమకొండ ప్రసాద్ గంగారపు రమేష్ చిలక భీమయ్య ఇజ్రాయేలు సామేలు వెంకటేశం పవన్ సంపత్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.